ప్రజావీక్షణం
విలేకర్లు కావలెను
అనుభవం ఉన్నవారు, పత్రికా రంగంలో ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవీ
9866330400

# ప్రజావీక్షణం
దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవీ
Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :284 07 సోమవారం సెప్టెంబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

# 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా..
# వాళ్లంతా బయటకొచ్చారు

- 'దిమాగీ నక్సల్' అనే హోమియోపతి మాత్రతో విమర్శకుల అసలు రంగు బయటపడిందన్న మోదీ
- గత ప్రభుత్వాల హయాంలోని వైఫల్యాలను విద్యార్థులకు వివరించిన ప్రధాని
- 2008 ఆర్థిక సంక్షోభం ఎదుర్కోవడంలో నాటి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- కరోనా, యుద్ధం వంటి సంక్షోభాలను తన ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని వెల్లడి
- భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ఆశలు నెరవేరడం లేదని వ్యాఖ్య



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విపక్ష నేతలపై మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. తాను గతంలో ప్రయోగించిన 'దిమాగీ నక్సల్' పదాన్ని పునరుద్ఘాటిస్తూ, అది ఒక హోమియోపతి మాత్రలా పనిచేసి విమర్శకుల అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. నిన్న ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ప్రభుత్వ పాలనను, గత ప్రభుత్వాల పనితీరును పోల్చి చూపిస్తూ పదునైన విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఎర్రకోట నుంచి నేను చేసిన ప్రసంగం మీరు విని ఉండొచ్చు. నేను ఎర్రకోట నుంచి 'దిమాగీ నక్సల్' అనే ఒక హోమియోపతి పిల్ ఇచ్చాను. హోమియోపతి సూత్రాల ప్రకారం, చికిత్స ప్రారంభించినప్పుడు మొదట్లో వ్యాధి మరింత తీవ్రమవుతుంది. అదే హోమియోపతి స్వభావం" అని వివరించారు. "అదేవిధంగా, నేను 'దిమాగీ నక్సల్' పిల్ ఇవ్వగానే, దిమాగీ నక్సల్స్ ఒక్కొక్కరుగా బయటకు రావడం మొదలుపెట్టారు. ఈ వ్యాధిని ప్రోత్సహిస్తున్న వారి అసలు రంగును ఇప్పుడు ప్రజలు కూడా చూస్తున్నారు" అని అన్నారు.గతంలో దేశం ఎదుర్కొన్న సంక్షోభాలను నాటి ప్రభుత్వాలు ఎదుర్కొన్న తీరును ప్రధాని తీవ్రంగా విమర్శించారు. "నేను మీకు చాలా విషయాలు చెప్పాను. 'ఇదేంటి? ఇది 140 కోట్ల మంది ప్రజలున్న దేశం. ఇది చాలా సులభం. మోదీ కొత్తగా ఏం చేశారు?' అని కొందరు అనుకోవచ్చు. కానీ అది నిజంగా అంత సులభమా? నేను మిమ్మల్ని మరోసారి పాత రోజుల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నాను" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ...మిగతా 2 లో...



## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు

- బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయిందన్న శ్రీధర్ బాబు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి
- బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు.

...మిగతా 2 లో...



## 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం: మహేశ్ గౌడ్

- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలన మధ్య తేడాపై చర్చకు సిద్ధమన్న మహేశ్ గౌడ్
- కేటీఆర్ సోషల్ మీడియాలో క్షణికానందం పొందుతున్నారని ఎద్దేవా
- తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క వాడిపోయిందని వ్యాఖ్య

తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తాము పోరాటాలు చేశామని టీపీ సీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కేసీఆర్ రాజీ నామా చేయాలంటూ హైద రాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మహాధ ర్నాలో మాట్లాడిన ఆయన, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గానికి మధ్య తేడాపై ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, బీఆర్ ఎస్ నాయకులకు ఆ సవాల్‌ను స్వీక రించే ధైర్యం ఉందా? అని నిలదీ శారు. గతంలో కేసీఆర్ చేసిన కొం డంత అప్పులను మోస్తూనే తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద పీట వేస్తోందని, దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు.

...మిగతా 2 లో...

## డీజీపీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత

- కవితపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్
- కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారని కవిత మండిపాటు
- కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరిక



తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా?

...మిగతా 2 లో...

## హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..
### ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

- హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు
- అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి
- వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరమని పిలుపు
- సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు



కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఆవిష్కరించారు. శాంతి, అహింస అనే గొప్ప సందేశాన్ని సమాజంలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారని ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కట్టడం ఆవిష్కరణ కాదని, శాంతి, అహింస వంటి కాలాతీతమైన సిద్ధాంతాలను పరిరక్షించి, భవిష్యత్ తరాలకు అందించే గొప్ప ప్రయత్నమని స్పష్టం చేశారు. భగవాన్ మహావీరుడి సందేశమైన 'పరస్పరోపగ్రహో జీవానామ్' అనే సూక్తికున్న ప్రాధాన్యతను ఆయన వివరించారు. ...మిగతా 2 లో...

### అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్..
## భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేసీఆర్ భారీ ఉద్యమం
- కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి
- అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం
- ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. సోమవారం ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా భారీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నారని పార్టీ ప్రకటించింది.ఆదివారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం వివరాలను అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాకు వెల్లడించారు. ...మిగతా 2 లో...

### ప్రైవేటీకరణ అంటూ కథనాలు..
## క్లారిటీ ఇచ్చిన ఇస్రో

- ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన భారత అంతరిక్ష సంస్థ
- మా పాత్ర తగ్గదు, మరింత కీలకమవుతుందని స్పష్టీకరణ
- అభివృద్ధి పరిశోధనలపై దృష్టి పెడతామన్న ఇస్రో
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యం సామర్థ్యాన్ని పెంచడానికేనని వెల్లడి
- 2035 నాటికి భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు లక్ష్యం



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రైవేటీకరిస్తున్నారంటూ గత కొద్ది రోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు సంస్థ ఆదివారం పూర్తి స్థాయిలో తెరదించింది. ఇస్రోను ప్రైవేటీకరించే ఆలోచన లేదని, దేశ అంతరిక్ష ప్రయోగాల్లో దాని ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేసింది. ...మిగతా 2 లో...

### ఐక్యరాజ్యసమితి కొత్త ప్రపంచ మ్యాప్ కు
## భారత్ ఓకే... కానీ...!

- ప్రపంచ పటాల మార్పుపై ఐరాస తీర్మానానికి భారత్ అనుకూలంగా ఓటు
- ప్రస్తుత మ్యాప్ ల్లో ఖండాల సైజులు తప్పుగా ఉన్నాయని పేర్కొన్న తీర్మానం
- ఏ ఒక్క నిర్దిష్ట మ్యాప్ నూ ఆమోదించడం లేదని స్పష్టం చేసిన భారత ప్రభుత్వం
- సరిహద్దులు, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీపడేది లేదని తేల్చిచెప్పిన వైనం
- జమ్మూకశ్మీర్, లడఖ్‌లను భారత అధికారిక మ్యాప్ ప్రకారమే చూపాలని పట్టు

ప్రపంచ పటాల (వరల్డ్ మ్యాప్) విషయంలో ఐక్యరాజ్యసమితి (ఐరాస) సాధారణ సభలో ప్రవేశపెట్టిన ఓ కీలక తీర్మానానికి భారత్ మద్దతు పలికింది. ప్రపంచ పటాల్లో ఖండాలు, దేశాల సైజులను మరింత కచ్చితంగా, యథార్థంగా చూపించాలన్న ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేసింది. అయితే, ఈ మద్దతుకు తమ షరతులు వర్తిస్తాయని, దేశ సార్వభౌమాధికారం, సరిహద్దుల విషయంలో తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని గట్టిగా స్పష్టం చేసింది.శతాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా వాడుకలో ఉన్న 'మెర్కేటర్ ప్రొజెక్షన్' మ్యాప్ ల్లో భూమధ్యరేఖకు దూరంగా ఉన్న ప్రాంతాలు వాస్తవం కంటే పెద్దవిగా కనిపిస్తాయి. ...మిగతా 2 లో...

### హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల
## ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

- ట్రాన్స్‌జెండర్ల బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్‌కు డీజీపీ ఆదేశం
- గతంలోనూ ఇలాంటి దందాలను అరికట్టామని వెల్లడి
- చింతల్‌లో గృహప్రవేశం వద్ద రూ. 50 వేలు డిమాండ్ చేసిన ఘటన వైరల్
- ప్రభుత్వ ప్రోత్సాహంతో పలువురు ట్రాన్స్‌జెండర్లు మంచి పేరు తెచ్చుకున్నారని ప్రశంస
- అన్ని కమిషనరేట్ల పరిధిలో తనిఖీలు చేపట్టాలని పోలీసులకు సూచన



కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవం తంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందిం చారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్) చేపట్టాలని అన్ని కమిషనరేట్ల పోలీసులను ఆదేశించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ...మిగతా 2 లో...

ప్రజావీక్షణం
దినపత్రిక

# ‘దిమాగీ నక్సల్’ పిల్ ఇచ్చా..

మొదటిపేజీ తరువాయి

# వాళ్లంతా బయటకొచ్చారు

2013 నాటి కేదార్‌నాథ్ విపత్తును ప్రస్తావిస్తూ.. “అప్పుడు యావత్ ప్రభుత్వం కకావికలమైంది. ఏం చేయాలో, ఎలా స్పందించాలో వారికి తెలియలేదు” అని గుర్తుచేశారు.అదేవిధంగా 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని కూడా అప్పటి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కోలేకపోయిందని విమర్శించారు. “2008లో బ్యాంకింగ్ సంక్షోభం వచ్చినప్పుడు, నాటి ప్రభుత్వం ఏళ్ల తరబడి ఆ సంక్షోభం చాటున దాక్కునే ప్రయత్నం చేసింది. దాన్ని ఎదుర్కొనే ధైర్యం కూడా వారికి లేదు. భారతదేశ మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ పతనం అంచుకు నెట్టబడింది” అని ఆయన పేర్కొన్నారు.తన ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ, వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కొన్నారో మోదీ వివరించారు. “మొదట ప్రపంచాన్ని స్తంభింపజేసిన కోవిడ్–19 మహమ్మారి వచ్చింది. ఆ తర్వాత రష్యా–ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైంది. వాణిజ్యం, సరఫరా గొలుసులు ఆయుధాలుగా మారాయి. పశ్చిమాసియాలో సంక్షోభం తలెత్తింది. ప్రతీసారి ‘ఇక భారత్ నిలబడదు’ అని అన్నారు. నన్ను నా అతిపెద్ద ఆరాధకులు (విమర్శకులు) అయితే ‘ఇప్పుడు మోదీ చిక్కుకున్నాడు, పడిపోయాడు, ఇక అతన్ని అణిచివేస్తారు’ అని సంతోషించారు. కానీ, నా దేశ ప్రజల ఆశీర్వాదాలకు ఎంత శక్తి ఉందంటే, భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ప్రతి కోరిక నెరవేరడం లేదు” అని మోదీ వ్యాఖ్యానించారు. 2013లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా మోదీ ఎస్ఆర్‌సీసీని సందర్శించారు. అప్పుడు విద్యార్థులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు ప్రధాని హోదాలో అదే వేదికపై నుంచి ప్రసంగించడం గమనార్హం.

# ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు.ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు.. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్..

# భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నీటిని ఎత్తిపోయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసిన పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు మిగిలిన పనులు పూర్తిచేస్తే 60 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని, కానీ కాంగ్రెస్ సర్కారు కక్షపూరితంగా దాన్ని పక్కనపెట్టిందని విమర్శించారు.“ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా, రాబోయే రోజుల్లో స్వయంగా కేసీఆర్ లక్షలాది మందితో ప్రత్యక్ష ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించాం” అని హరీశ్ రావు తెలిపారు.అసెంబ్లీలోనూ ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. సెక్షన్ 22ఏ కింద భూములను ‘నిషేధిత జాబితా’లో చేర్చి రైతులను వేధించడం, విద్యుత్ కోతలు, రుణమాఫీ వైఫల్యం, పాలిటెక్నిక్ జీవో 97 రద్దు, సింగరేణి కుంభకోణాలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ అమలులో వైఫల్యాలపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తామన్నారు.అసెంబ్లీకి కేసీఆర్ హాజరుకాకపోవడంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను హరీశ్ రావు తిప్పికొట్టారు. “ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడే వీధి స్థాయి భాషను వినడానికి కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిన అవసరం లేదు” అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఎన్టీఆర్, జయలలిత, చంద్రబాబు వంటి నేతలు శాసనసభలో అవమానాలకు గురైనప్పుడు సభను బహిష్కరించి, ప్రజా తీర్పుతో తిరిగి ముఖ్యమంత్రులుగా వచ్చారని, కేసీఆర్ కూడా అదే మార్గంలో పయనిస్తున్నారని అన్నారు.ప్రతిపక్ష నేత భద్రత ఖర్చుపై మాట్లాడే సీఎం రేవంత్ రెడ్డి, కనీసం వార్డు మెంబర్‌గా కూడా లేని తన సోదరుడు తిరుపతి రెడ్డికి నలుగురు గన్‌మెన్లను పెట్టి రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని కూడా సభలో ప్రస్తావిస్తామన్నారు. ప్రజా సమస్యలపై సమగ్ర చర్చకు వీలుగా అసెంబ్లీ శసమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ డిమాండ్‌పై స్పందిస్తూ.. ‘ఆరు గ్యారెంటీలు’, రుణమాఫీ హామీని నిలబెట్టుకోనందుకు ముందుగా సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పాలన చేతగాక, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతోనే.. కేసీఆర్ రాజీనామా అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నా.. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, దళిత, గిరిజన, బీసీ వర్గాలను దారుణంగా మోసం చేసిందని విమర్శించారు.

# 2040 వరకు తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం: మహేశ్ గౌడ్

మొదటిపేజీ తరువాయి

కేటీఆర్ కేవలం సోషల్ మీడియాకే పరిమితమై క్షణికానందం పొందుతున్నారని, ఆయన చదువుకున్నప్పటికీ సంస్కారం లేని రీతిలో ప్రవర్తిస్తున్నారని మహేశ్ గౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుతూ గద్దర్, అందెశ్రీ, పూలే, సర్దార్ సర్వాయి పాపన్న వంటి మహనీయులను గౌరవించిన ఘనత కాంగ్రెస్‌దేనని తెలిపారు. కేసీఆర్ తన కొడుకు, అల్లుడి రాజకీయ ప్రయోజనాల కోసం ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని, అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడటంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ చేతకాకపోతే రాజీనామా చేసి తప్పుకోవాలని హితవు పలికారు. రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు ఏలే శక్తి కాంగ్రెస్‌కు ఉందని, తెలంగాణలో 2040 వరకు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తేల్చిచెప్పారు. తెలంగాణ మట్టిలో బీఆర్ఎస్ అనే మొక్క ఇప్పటికే వాడిపోయిందని, బీజేపీ అనే మొక్క అసలు మొలకెత్తనే మొలకెత్తదని ఆయన ఎద్దేవా చేశారు.

# ప్రైవేటీకరణ అంటూ కథనాలు..

# క్లారిటీ ఇచ్చిన ఇస్రో

మొదటిపేజీ తరువాయి

ఇస్రో భవిష్యత్ పాత్రపై కొన్ని మీడియా సంస్థలు అసత్యాలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని, ఈ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని ఇస్రో పేర్కొంది. “ఇస్రోను ప్రైవేటీకరించరు, దాని ప్రాముఖ్యాన్ని తగ్గించరు. అత్యాధునిక అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి, వ్యూహాత్మక ప్రయోగాలు, అంతరిక్ష విజ్ఞానం, అన్వేషణ వంటి కీలక రంగాలలో ఇస్రో దేశానికి ప్రధాన సంస్థగా కొనసాగుతుంది” అని ఆ ప్రకటనలో తేల్చిచెప్పింది. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వెనుక ఉద్దేశం ఇస్రో పాత్రను తగ్గించడం కాదని, మరింత ఉన్నతమైన లక్ష్యాలపై దృష్టి సారించేలా చేయడమేనని వివరించింది. 2020లో ప్రారంభమైన సంస్కరణలు, 2023 భారత అంతరిక్ష విధానం ద్వారా దేశంలో బలమైన, ప్రపంచంతో పోటీపడగల అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని తెలిపింది. దీనివల్ల ఇస్రో ప్రాధాన్యం తగ్గదని, భారత అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ స్వరూపం, సామర్థ్యం విస్తరిస్తాయని పేర్కొంది.సాంకేతికంగా అభివృద్ధి చెందిన, పునరావృతమయ్యే పనులను పరిశ్రమలకు అప్పగించడం ద్వారా ఇస్రో శాస్త్రవేత్తలు, సిబ్బంది తమ సమయాన్ని అధునాతన పరిశోధనలు (ఆర్ అండ్ డీ), కొత్త తరం టెక్నాలజీలు, సంక్లిష్టమైన జాతీయ ప్రాజెక్టులపై కేంద్రీకరించగలరని ఇస్రో తెలిపింది. ఇది “ఇస్రో నేతృత్వంలోని జాతీయ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ”కు నాంది పలుకుతుందని వివరించింది. భవిష్యత్ లక్ష్యాలు ఇవే..భవిష్యత్తులో ఇస్రో పాత్ర మరింత బలోపేతం కానుంది. ముఖ్యంగా, మానవసహిత అంతరిక్ష యాత్రలు (గగన్‌యాన్), కొత్త తరం ప్రయోగ వాహనాలు, చంద్రుడు, ఇతర గ్రహాలపై పరిశోధనలు, 2035 నాటికి ‘భారతీయ అంతరిక్ష్ స్టేషన్’ ఏర్పాటు, 2040 నాటికి చంద్రుడిపైకి భారతీయుడిని పంపడం వంటి భారీ లక్ష్యాలపై ఇస్రో దృష్టి పెడుతుంది.ప్రస్తుతం 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యం. ఈ స్థాయి వృద్ధిని కేవలం ప్రభుత్వ వనరులతో సాధించడం అసాధ్యమని, దీనికి ప్రైవేట్ పెట్టుబడులు, పారిశ్రామిక సామర్థ్యం, ప్రపంచ మార్కెట్ అవసరమని ఇస్రో స్పష్టం చేసింది. 2020లో కొన్ని మాత్రమే ఉన్న స్పేస్ స్టార్టప్‌లు, నేడు 450కి పైగా పెరగడమే ఈ సంస్కరణల విజయానికి నిదర్శనమని పేర్కొంది.

# హైదరాబాద్‌లో ‘అహింసా స్థూపం’..

## ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

‘జీవులన్నీ పరస్పర మద్దతు, సహకారంతో ముడిపడి ఉంటాయి’ అని దీని అర్థమని, ఈ సూక్తిని స్థూపంపై చెక్కారని తెలిపారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో హింస, ఘర్షణలు కొనసాగుతున్న తరుణంలో పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం అనే సందేశం ఎంతో అవసరమని ఆయన నొక్కిచెప్పారు.భారత్ ఎల్లప్పుడూ అహింసా మార్గాన్నే అనుసరించిందని, కశ్మీర్‌లో హింసకు ముగింపు పలికి, శాంతిని పునరుద్ధరించడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అహింస అనేది బలహీనత కాదని, అదొక గొప్ప బలమని అన్నారు. అహింసా స్థూపం ఏర్పాటుకు చొరవ తీసుకోవడం ద్వారా ‘నారీశక్తి’ స్ఫూర్తిని, మహిళా నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని ఇది ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన జైన సమాజ మహిళలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలే అభివృద్ధికి చోదకశక్తిగా నిలుస్తున్నారని, శాసనసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే ‘నారీశక్తి వందన్ అధినియమ్’ ఇందుకు నిదర్శనమని తెలిపారు.హైదరాబాద్ విభిన్న సంస్కృతులకు నిలయమని, నగరం సాధిస్తున్న ప్రగతి వెనుక ఈ వైవిధ్యమే కీలక శక్తిగా ఉందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. మహానగర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధిలో జైన, బ్రాహ్మణ, మహేశ్వరి వంటి వర్గాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. ‘వికాస్ భీ, విరాసత్ భీ’ (అభివృద్ధితో పాటు వారసత్వం) అనే స్ఫూర్తితో ‘వికసిత్ భారత్ 2047’ లక్ష్య సాధనలో హైదరాబాద్ ముఖ్యపాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్న స్వార్థ శక్తులను ఓడించడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. నేటి యువత (జెన్–జీ) సాంకేతికతతో ప్రపంచాన్ని జయించాలని, అదే సమయంలో భారతీయ సాంస్కృతిక విలువలను ఎన్నడూ విస్మరించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ కె. విశ్వేశ్వర్ రెడ్డి, జైన సమాజ ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఐక్యరాజ్యసమితి కొత్త ప్రపంచ మ్యాప్ కు

# భారత్ ఓకే... కానీ...!

మొదటిపేజీ తరువాయి

ఈ వక్రీకరణను సరిదిద్దేందుకు ‘ఈక్వల్–ఏరియా’ (సమాన విస్తీర్ణం) ప్రొజెక్షన్‌లను ప్రోత్సహించాలని కోరుతూ ‘కరెక్ట్ ది మ్యాప్’ పేరుతో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనివల్ల ఆఫ్రికా, భారత్ వంటి గ్లోబల్ సౌత్ దేశాలు వాటి వాస్తవ పరిమాణంలో కనిపిస్తాయి. సెప్టెంబర్ 4న జరిగిన ఓటింగ్‌లో ఈ తీర్మానానికి అనుకూలంగా 164 దేశాలు ఓటు వేయగా, అమెరికా వ్యతిరేకించింది. మరో 6 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.ఈ ఓటింగ్‌పై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు. ఖండాల వాస్తవ పరిమాణాన్ని చూపించే సూత్రానికి మాత్రమే తాము మద్దతిస్తున్నామని, దీనివల్ల ఏదో ఒక నిర్దిష్ట మ్యాప్ ను (ఈక్వల్ ఎర్త్ వంటివి) ఆమోదిస్తున్నట్లు కాదని తెలిపారు. ఈ తీర్మానానికి, రాజకీయ సరిహద్దులకు, వివాదాస్పద ప్రాంతాలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.భారత సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని భారత్ తేల్చిచెప్పింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లఢఖ్‌లతో కూడిన భారత భూభాగాన్ని, దేశ అధికారిక మ్యాప్ ప్రకారమే కచ్చితంగా చూపించాలని ఉద్ఘాటించింది. దీనికి భిన్నంగా చిత్రీకరించే ఎలాంటి ప్రయత్నాన్నైనా అంగీకరించబోమని పేర్కొంది. ఈ తీర్మానం దేశాలపై చట్టపరంగా తప్పనిసరి కానప్పటికీ, వాస్తవ సైజులు ముఖ్యమైన చోట ఈక్వల్–ఏరియా మ్యాప్ లను వాడాలని ప్రభుత్వాలను, సంస్థలను ప్రోత్సహిస్తుంది.

# డీజీపీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత

మొదటిపేజీ తరువాయి

నాలాంటి ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి?” అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈ డీజీపీ బాధ్యతలు స్వీకరించాకే క్రైమ్ రేటు పెరిగిందని, గంజాయి విక్రయాలపై సిగ్గుచేటు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారుల కాళ్లు పట్టుకున్న రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించారని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమకారుల్లో ఉన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని, ఇక మిగిలింది ఆమరణ దీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల సంక్షేమంపై స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తప్పుడు లెక్కలు చూపిన కాంగ్రెస్, ఇప్పుడు బీసీల కోసం ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# హైదరాబాద్‌లో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు.ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక



# బాపట్ల జిల్లా ప్రజలందరికి ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు

## జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్

## వినాయక మండపాలు, విగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి

## సింగిల్ విండో విధానంలో అనుమతుల ప్రక్రియ మరింత సులభతరం

## ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం ప్రత్యేక పోర్టల్ ప్రారంభం

బాపట్ల : సెప్టెంబర్ 6 ( ప్రజా వీక్షణం )




బాపట్ల జిల్లాలో వినాయక మండపాలు, విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ శ్రీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ స్పష్టం చేశారు. అనుమతుల ప్రక్రియను వేగవంతం,సరళతరం చేస్తూ ఆన్‌లైన్ 'సింగిల్ విండో' విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ఈ విధానం ద్వారా పోలీస్, ఫైర్,మున్సిపల్/పంచాయతీ, విద్యుత్,రెవెన్యూ శాఖలకు సంబంధించిన అనుమతులను ఒకే చోట,పూర్తిగా ఉచితంగా పొందవచ్చని పేర్కొన్నారు.ఆన్‌లైన్ దరఖాస్తు విధానం: నిర్వాహకులు https://ganeshutsav.net/ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ముందుగా మొబైల్ నంబర్ నమోదు చేసి,ఓటీపీ ద్వారా అప్లికేషన్ ప్రక్రియను ప్రారంభించాలి. ఫారమ్‌లో కోరిన వివరాలు పూర్తి చేసి, అవసరమైన పత్రాలను జతచేసి సమర్పించాలి. దరఖాస్తు పరిశీలన అనంతరం సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి అనుమతులు మంజూరు చేస్తారు. అనుమతి పొందిన తర్వాత క్యూ ఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ ఎన్ ఓ సీ ను అదే పోర్టల్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని, మండపం వద్ద ప్రదర్శించాలి .దరఖాస్తుకు కావాల్సిన వివరాలు: ప్రధాన నిర్వాహకుడి ఆధార్,చిరునామా వివరాలు. కమిటీకి చెందిన ఐదుగురు బాధ్యతాయుతమైన సభ్యుల పేర్లు,మొబైల్ నంబర్లు. మండపం ఏర్పాటు చేసే స్థలం వివరాలు,స్థల యజమాని అనుమతి పత్రం లేదా స్థానిక సంస్థల ఎన్ ఓ సీ.మండపం, విగ్రహాల పరిమాణం తాత్కాలిక విద్యుత్ సరఫరా అనుమతి వివరాలు. నిమజ్జనం తేదీ, సమయం, ప్రదేశం, ఊరేగింపు మార్గం మరియు ఉపయోగించే వాహనం వివరాలు.భద్రత మరియు నిర్వహణ నిబంధనలు: మండపాలు ప్రజల రాకపోకలకు, అంబులెన్స్, ఫైర్ ఇంజిన్ వంటి అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలిగించకూడదు. మండపాల వద్ద తగినంత వెలుతురు, విద్యుత్ భద్రత, అగ్నిమాపక పరికరాలు, పారిశుధ్య ఏర్పా ట్లు ఉండాలి. ముఖ్యమైన మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి,బాధ్యతా యుతమైన వాలంటీర్లను నియమించాలి. లౌడ్‌స్పీకర్లు,ఐజీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి.రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 06:00 గంటల వరకు మైకులు/ లౌడ్‌స్పీకర్లు ఉపయోగించరాదు. ఊరేగిం పుల సమయంలో పోలీస్ శాఖ సూచించిన మార్గాలు,సమయాలను మాత్రమే పాటిం చాలి.నిమజ్జన సమయంలో తీసుకోవలసిన భద్రతా చర్యలు: అధికారికంగా గుర్తించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం నిర్వహించాలి. నదులు,కాలువలు, చెరువులు,తాగునీటి వనరులు వంటి నిషేధిత ప్రాంతాల్లో అనధికారిక నిమజ్జనాలు పూర్తిగా నిషిద్ధం. నిమజ్జన ప్రాంతాల్లో బారికేడ్లు, ప్రత్యేక ప్రవేశ – నిష్క్రమణ మార్గాలు, లైఫ్ జాకెట్లు, రక్షణ పడవలు, శిక్షణ పొందిన ఈతగాళ్లు, అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. హెచ్చరిక:శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, అనధికా రిక మార్గాల్లో ఊరేగింపులు నిర్వహించినా, శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.పర్యావరణ పరిరక్షణ: పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరిస్తూ,నియమ నిబంధనలు పాటిస్తూ వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా,ఆనందకర వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# నేటి ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలి..

దేవరకద్ర, సెప్టెంబర్6 ప్రజా వీక్షణం



మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమా నికి అన్ని శాఖల అధికారులు పాల్గొనా లని. ఎంపీడీవో శ్రీనివాసరావు, ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. మండల పరిధిలోగల అన్ని శాఖల అధికారులు ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి రావాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన ఫిర్యాదులను తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజావాణి కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం చేసే అధికారు లకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. మండల స్థాయిలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు.

# రేకులంపల్లి - పేరూర్ రోడ్డు... మృత్యు రోడ్డుగా మారింది..

దేవరకద్ర సెప్టెంబర్ 6 ప్రజా వీక్షణం

నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండల పరిధిలో రేకులంపల్లి నుంచి పేరూరు వెళ్లే రహదారి పూర్తిగా అధ్వాన స్థితిలో ఉన్నది. ఈ రహదారి గురించి ప్రజా ప్రతినిధులు గాని అధికారులు కానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.1000 రోజుల కాంగ్రెస్ పాలనలో కనీసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను, పొదలను కూడా తొలగించలేకపోయార అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఈ ఫోటో చూడండి. ఇది ఏ అడవిలోనో తీసిన ఫోటో కాదు. ఇది మన రేకులంపల్లి నుండి పేరూర్ వెళ్లే ప్రధాన రోడ్డు!1000 రోజులు... అంటే దాదాపు 3 సంవత్సరాలు పాలించారు. వేల కోట్ల బడ్జెట్, వందల హామీలు, పెద్ద పెద్ద ప్రకటనలు. కానీ ఈ ఒక్క రోడ్డులో ఇరువైపులా పెరిగిన చెట్లను కొట్టించే తీరిక కూడా ఈ ప్రభుత్వానికి లేదా మలుపు తిరిగితే ఎదురుగా ఏం వస్తుందో కనిపించదు. లారీనా బస్సా బైకా ఏమీ తెలియదు. చెట్లు, ముళ్ల పొదలు రోడ్డు మీదకు వచ్చేశాయి. రోడ్డు కాస్తా సగం అయిపోయింది.ఈ రోడ్డు మీద ఇప్పటివరకు ఎన్నో ప్రమాదాలు జరిగాయి. ఎంతో మందికి గాయాలయ్యాయి స్కూల్ కి వెళ్లే చిన్న పిల్లలను పంపాలంటే తల్లిదండ్రులకు భయం. రైతులు తమ పంటను మార్కెట్ కి తీసుకెళ్లాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకోవాల్సిందే.అభివృద్ధి అంటే ఏంటి హైదరాబాద్ లో కూర్చుని పేపర్లలో, టీవీల్లో ప్రకటనలు ఇవ్వడమా లేక పల్లెల్లో ప్రజలు తిరిగే రోడ్డును బాగుచేయడమా కనీసం చెట్లు కొట్టించడానికి కూడా నిధులు లేవా లేక మా ప్రాణాలకు విలువ లేదా ఓట్ల కోసం ఇంటింటికీ వస్తారు. కానీ మా రోడ్డు సమస్య కోసం ఒక్క నాయకుడు కూడా రావడం లేదని ప్రజలు అడుగుతున్నారు – ఇదేనా కాంగ్రెస్ 1000 రోజుల పాలన ఇదేనా మీరు చెప్పే ఇందిరమ్మ రాజ్యం వెంటనే స్పందించండి. రేకులంపల్లి – పేరూర్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు, పొదలు తొలగించండి. రోడ్డును వెడల్పు చేసి, మరమ్మత్తు చేయండి. లేకపోతే జరిగే ప్రతి ప్రమాదానికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు శ్రద్ధ తీసుకొని వెంటనే రోడ్డు మరమ్మతులు చేయాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# కొవ్వూరులో ఊహించని రీతిలో భారీ పీడీఎస్ బియ్యం పట్టివేత!






## ఏలూరు నుండి కాకినాడకు తరలిస్తుండగా పట్టుబడ్డ 40 టన్నుల రేషన్ బియ్యం..

## స్వాధీనం చేసుకున్న సొమ్ము విలువ రూ. 50 లక్షలు.. రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు!

కొవ్వూరు, సెప్టెంబర్ 6:(ప్రజా వీక్షణం)

పేద ప్రజలకు ప్రభుత్వం ఎంతో ఆశయంతో అందిస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్ ) బియ్యం పక్కదారి పడుతోంది. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కుల ఆటలు కొవ్వూరులో సాగలేదు.కొవ్వూరు పరిధిలోని రద్దీగా ఉండే గామన్ బ్రిడ్జి సమీపంలో విజిలెన్స్ మరియు రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన అత్యంత రహస్య, ఆకస్మిక తనిఖీల్లో భారీ ఎత్తున అక్రమ రవాణా గుట్టు రట్టయింది.అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు, ఏలూరు నుంచి కాకినాడ వైపు భారీ ఎత్తున పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో విజిలెన్స్ దళాలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కొవ్వూరులోని ప్రముఖ గామన్ బ్రిడ్జి వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పదంగా వస్తున్న వాహనాలను ఆపి తనిఖీ చేయగా, ప్రభుత్వ ముద్రతో ఉన్న రేషన్ బియ్యం బస్తాలు బయటపడ్డా యి. ఈ దాడుల్లో సుమారు 40 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని అధికారు లు స్వాధీనం చేసుకోగా, బహిరంగ మార్కెట్లో దీని విలువ సుమారు రూ. 50 లక్షలు ఉంటుందని అధికారిక అంచనా వేస్తున్నారు. బియ్యంతో పాటు రవాణాకు ఉపయోగిస్తున్న భారీ లారీను అధికారులు తక్షణమే సీజ్ చేశారు.ఈ భారీ ఆపరేషన్‌ను అత్యంత పకడ్బందీగా అమలు చేయడంలో విజిలెన్స్ ఎస్పీ ఎం.టి.వి. రామ్ కుమార్, విజిలెన్స్ సీఐ జి. మధుబాబు, సివిల్ సప్లైస్ డీటీ సునీత, మరియు ఆర్టీఏ అధికారి శివప్రసాద్ సంయుక్తంగా పాల్గొని అక్రమ రవాణాకు చెక్ పెట్టారు. పట్టుబడిన వాహనాలు, నిల్వలపై అధికారులు కేసు నమోదు చేశారు.ప్రస్తుతం ఈ అక్రమ రవాణా వ్యవహారంపై అధికారులు సర్వత్రా విచారణను ముమ్మరం చేశారు. ఈ సిండికేట్ వెనుక ఎవరున్నారు? ఈ భారీ మొత్తంలో బియ్యాన్ని ఏలూరు చుట్టుపక్కల ఎక్కడెక్కడ సేకరించారు? కాకినాడకు ఈ బియ్యాన్ని ఎందుకు తరలిస్తున్నారు? ఇక్కడ నుంచి వేరే ప్రాంతాలకు లేదా అక్రమంగా ఎగుమతి చేసే ప్లాన్ ఏమైనా ఉందా? అనే కోణంలో అధికారులు లోతైన విచారణ కొనసాగిస్తున్నారు.పేదవాడి కడుపు కొట్టేలా రేషన్ బియ్యాన్ని అక్రమంగా బ్లాక్ మార్కెట్కు తరలిస్తే ఎంతటివారైనా సరే ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులోనూ ఇటువంటి అక్రమ రవాణా దారులపై విజిలెన్స్ కొరడా మరింత గట్టిగా ఉంటుందని స్పష్టం చేశారు. కొవ్వూరులో వెలుగు చూసిన ఈ భారీ రేషన్ బియ్యం కుంభకోణం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది.

# మహిళ సమాఖ్య భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి..

దేవరకద్ర సెప్టెంబర్ 6 ప్రజా వీక్షణం

జిల్లా కేంద్రంలో 23. 24 .48 డివిజన్ ల పరిధిలో ఎంప్లాయిస్ కాలనీ లో నూతనంగా నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలతో ఆయన మాట్లాడారు మహిళా సంఘాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అందుకు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.మూడు డివిజన్ల పరిధిలో ఈ సమస్య భవనం నిర్మాణం చేపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్ కిషన్ నాయక్,గోవర్ధన్ గౌడ్, రమేష్ రెడ్డి . సిరాజ్ ఖాద్రి.తో పాటు మహిళా సంఘాల ఆర్పీలు పాల్గొన్నారు



ప్రజావీక్షణం దినపత్రిక

# చంద్రబాబు, లోకేష్‌ల ఆశయాలతో ముందుకు



పోలవరం నియోజకవర్గం అప్పలరాజుగూడెంలో గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి ఆధ్వర్యంలో అంబరాన్నంటిన 'ఇంటింటికి తెలుగుదేశం' విజయోత్సవం!

చంద్రబాబు, లోకేష్, సురేంద్ర నాథ్ చౌదరిల నినాదాలతో మార్మోగిన వీధులు

నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల పాలనా సంక్షేమ సందేశాన్ని ప్రతి గడపకూ చేరవేసిన తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి

**అప్పలరాజుగూడెం సెప్టెంబర్ 06(ప్రజా వీక్షణం)**




తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ల ఆశయాలు, పోలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి నాయకత్వ పటిమ ప్రధానాంశాలుగా అప్పలరాజు గూడెంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా పోలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గన్నిన సురేంద్ర నాథ్ చౌదరి అప్పలరాజుగూడెంలో ప్రతి గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.రాష్ట్ర ప్రజల సంక్షే మం కోసం నారా చంద్రబాబు నాయుడు గతంలో అందించిన సుపరిపాలనను, భవిష్యత్తులో రాబోయే సంక్షేమ పథకాలను సురేంద్ర నాథ్ చౌదరి ప్రజలకు వివరించారు. అలాగే, యువత ఉపాధి కోసం నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' ఆశయాలను గ్రామస్థులకు తెలియజేశారు.చంద్రబాబు, లోకేష్‌ల అడుగుజాడల్లో నడుస్తూ, నియోజకవర్గంలో తెలుగు యువతను సమాయత్తం చేస్తూ సురేంద్ర నాథ్ చౌదరి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారు.అలాగే అప్పలరాజుగూడెం గ్రామంలో గడప గడపకి వెళ్లిన గన్నిన సురేంద్ర నాథ్ చౌదరికి గ్రామస్థులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన.. చంద్రబాబు, లోకేష్‌ల నాయక త్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, గ్రామాల్లోని ప్రతి సమస్యను పరిష్కరించేం దుకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు "చంద్రబా బు, లోకేష్, సురేంద్ర నాథ్ చౌదరి" నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో అప్పలరాజుగూడెం వీధులు మార్మోగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తెలుగు యువత సభ్యు లు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# బాపట్లలో యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల వాడకం - అధికారుల తనిఖీలు శూన్యం

## ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా ప్లాస్టిక్ గ్లాసులు వాడకం

**బాపట్ల : సెప్టెంబర్ 6 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల పట్టణంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం యథావిధిగా కొనసాగుతోంది. నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగించకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ.. మార్కెట్,ఫ్రూట్స్ బళ్ళ వద్ద, పలు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల వినియోగం కనిపిస్తోంది.ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతున్నా సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.









# వైద్య ముసుగులో మత్తు దందా: 20 వేల ట్రామడిక్స్ ఇంజెక్షన్ల గుట్టు రట్టు!

జంగారెడ్డిగూడెంలో కలకలం: భారీగా మత్తు ఇంజెక్షన్లు స్వాధీనం, ఒకరి అరెస్ట్

యువత ప్రాణాలతో చెలగాటం: డాంగే నగర్‌లో పోలీసుల ఆకస్మిక దాడి, 7,550 ఇంజెక్షన్ల సీజ్

మత్తు పదార్థాల విక్రేతలపై ఉక్కుపాదం: డీఎస్పీ వెంకటేశ్వర్లు సంచలన హెచ్చరికలు

లైసెన్స్ అడ్డంపెట్టి ఇల్లీగల్ బిజినెస్: జంగారెడ్డిగూడెంలో బట్టబయలైన చీకటి దందా

**జంగారెడ్డిగూడెం సెప్టెంబర్ 06(ప్రజా వీక్షణం)**






ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో వైద్య ముసుగులో యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్న భారీ మత్తు ఇంజెక్షన్ల దందాను పోలీసులు రట్టు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జంగారెడ్డిగూడెం డివిజన ల్ పోలీసు అధికారి (డీఎస్పీ) వెంకటేశ్వర్లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.జంగారెడ్డిగూడెం ప్రాంతంలో ఒక వైద్య ఏజెన్సీ నిర్వాహకుడు చట్టబద్ధమైన అనుమతిని అడ్డం పెట్టుకుని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా 20,000 ట్రామడిక్స్ మత్తు ఇంజెక్షన్లను పెద్ద ఎత్తున కొనుగోలు చేశాడు. వైద్యుల చీటీలు ఏవీ లేకుండానే, కేవలం లాభాపేక్షతో అమాయక యువతను లక్ష్యంగా చేసుకుని వాటిని అధిక ధరలకు అక్రమంగా విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది.ఈ సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడి కదలికలపై నిఘా పెట్టి, స్థానిక డాంగే నగర్‌లోని ఒక పనిశాలలో మత్తు ఇంజెక్షన్లను నిల్వ ఉంచినట్లు గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా దాచిపెట్టిన 7,550 ఇంజెక్షన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా ఇంజెక్షన్లు ఎక్కడికి తరలించారు, ఈ నెట్‌వర్క్‌లో ఇంకెవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. నిందితుడిపై సాధారణ చట్టాలు కాకుండా, అత్యంత కఠినమైన మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ఎదుట హాజరుపరుస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... జిల్లాలో మత్తు పదార్థాలు, గంజాయి లేదా అక్రమ ఔషధాల విక్రయాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అనుమతులు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వైద్య దుకాణాలు, ఏజెన్సీల అనుమతులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును నాశనం చేసే ఇలాంటి అసాంఘిక శక్తుల సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరా లు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం నిత్యవసర వస్తువులు అందజేత

**చీరాల : సెప్టెంబర్ 6 ( ప్రజా వీక్షణం )**

ప్రకాశం జిల్లా దర్శి మండలంలో నివాసం ఉంటున్న బోడెపోగు కృపమ్మకి గుండెపోటు కారణంగా స్టంట్ వేయడం వల్ల ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని కృతి ఫౌండేషన్ ను సహాయం అడగగా వారి కుటుంబానికి నెలకి సరిపడా బియ్యం మరియు నిత్యవసర వస్తువులను ఆదివారం అందజేశారు.అదే విధంగా ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం ఊళ్లగళ్ళులోని ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న టీ.కోటమ్మ అనే ఒంటరి మహిళకు ఆర్థికంగా ఇబ్బందిగా ఉందని కృతి ఫౌండేషన్ సహాయం అడగగా ఆవిడకు నెలకి సరిపడా బియ్యం మరియు నిత్యవసర వస్తువులను అందజేశారు.అలాగే తాళ్లూరి మండలం వెలుగువారి పాలెం లో నివాసం ఉంటున్న అల్లూరి దివ్య అనే మానసిక వికలాంగురాలికి నెలకి సరిపడా బియ్యం మరియు నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ దర్శి కో - ఆర్డినేటర్ నందూరి సైదులు,ముండ్లమూరు కో - ఆర్డినేటర్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



# హామీలు ఇచ్చి ఓట్లు అడిగారు..

## ఓట్లు అయిపోయాక హామీలను మర్చిపోయారు..

## ఇంటింటికి కార్డులు పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..

**దేవరకద్ర సెప్టెంబర్ 6 ప్రజా విక్షణం**

ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన మాటలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని నాయకులు ఆరోపించారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల బాకీ కార్డులను దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మరియు మండల పరిధిలోని గ్రామం లో ఇంటి ఇంటికి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేశారు.మాట ఇచ్చారు మరిచారు!ఓట్లు అడిగారు గెలిచారు అధికారంలోకి వచ్చారు. ప్రజలను మరిచారు అని నాయకులు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే అని నాయకులు అన్నారు. ఆరు గ్యారెంటీలను సంపూర్ణంగా అమలు చేయాల్సిందే అని నాయకులు తెలిపారు.ప్రజల హక్కుల కోసం బిఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది.హామీలు అమలు అయ్యే వరకు మా ప్రశ్న ఆగదు అని నాయకులు తెలిపారు.ప్రజల గొంతు మూగబోదు. అని నాయకులన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బాలరాజ్, సత్యం సాగర్, చలమారెడ్డి, అడ్డు, రాధాకృష్ణ, కౌన్సిలర్ పాండు, వెంకటేష్ ,గ్రామ, బిఆర్ఎస్ నాయకులు యువకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సంచలనం రేపుతున్న వేలేరుపాడు భూసేకరణ కుంభకోణం!

## కూటమి నేతల 'రూ.4 లక్షల కమిషన్' దందాపై నిప్పులు చెరిగిన వైసీపీ

**వేలేరుపాడు సెప్టెంబర్ 06(ప్రజా వీక్షణం)**

పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల పరిహారంలో భారీ అవకతవకలు జరుగుతున్నాయంటూ ఏలూరు జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వేలేరుపాడు మండలంలో పోలవరం ముంపు భూముల పరిహార పంపిణీలో కూటమి నేతలు పెద్ద ఎత్తున కమిషన్లు దండుకుంటున్నారంటూ వైఎస్సార్‌సీపీ నేత కామినేని వెంకటేశ్వరరావు చేసిన సంచలన ఆరోపణలు ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.వేలేరుపాడు మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కామినేని వెంకటేశ్వరరావు మాట్లాడారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాల ఏర్పాట్లపై చర్చించేందుకు సమావేశమైతే, టీడీపీ నేతలు దీనిని వక్రీకరించి అనవసర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.భూసేకరణకు తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కేవలం రైతన్నలకు న్యాయమైన పరిహారం దక్కాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని ఆయన తేల్చిచెప్పారు. ముఖ్యంగా వేలేరుపాడు మండలంలో పోలవరం ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు ప్రభుత్వం ఎకరాకు రూ.15 లక్షల పరిహారం ఇస్తుండగా... 'మేము అధికారంలో ఉన్నాం, మేము చెప్పిన వారికే పరిహారం వస్తుంది' అంటూ కొందరు టీడీపీ నేతలు, మండల అధ్యక్షుడు అమరవరం అశోక్ లతో కలిసి రైతుల నుండి ఎకరాకు రూ.4 లక్షల వరకు కమిషన్ డిమాండ్ చేస్తు న్నారనే ఆరోపణలు తమ దృష్టికి వచ్చాయని ఆయన సంచలన వ్యాఖ్య లు చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందనే ధీమాతో అరాచకాలకు పాల్పడుతోందని, ఇతరుల తప్పులను ఎత్తిచూపే ముందు తమపై వస్తున్న కమిషన్ ఆరోపణలకు టీడీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల హక్కుల కోసం ఎంతవరకైనా పోరాడతామని, అక్రమాలు, దౌర్జన్యాలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రైతుల నుంచి జరుగుతున్న వసూళ్లపై ప్రభు త్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవా లను వెల్లడించాలని, రాబోయే స్థానిక సంస్థ ల ఎన్నికలు మరియు 2029 శాసనసభ ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం తప్పదని ధీమా వ్యక్తం చేశారు.







# తాళ్ల వెంకటేష్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరువీధుల

గుంటూరు : సెప్టెంబర్ 6 ( ప్రజా వీక్షణం )

బీసీ ముద్దుబిడ్డ,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,నందిగామ నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా గుంటూరు నగరంలోని బృందవన్ గార్డెన్స్ లో తాళ్ల వెంకటేష్ యాదవ్ కార్యాలయంలో ఆదివారం టీడీపీ రాష్ట్ర నాయకులు,జాతీయ యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రుజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.



# బాధితుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల..

దేవరకద్ర సెప్టెంబర్ 6 ప్రజా వీక్షణం

ఇటీవల దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాద బాధితుడిని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,దేవరకద్ర మున్సిపల్ 11వ వార్డుకు చెందిన రామలక్ష్మి కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని రితిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆదివారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. కుటుంబ సభ్యులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వైద్యులతో మాట్లాడి బాధితుడికి మెరుగైన వైద్యం అందించి, త్వరగా కోలుకునేలా అవసరమైన చికిత్స అందించాలనిఆయన కోరారు. ఆల వెంట కౌన్సిలర్ రాధా కొండల్, మాజీ దేవస్థానం చైర్మన్ భాస్కర్ రెడ్డి, కురుమూర్తి, తదితరులు ఉన్నారు.



# ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మున్నేరు కాలువ పూడికతీత పనులు పూర్తి: రైతన్నలకు సాగునీటి కష్టాలు దూరం!

నందిగామ, సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో రైతుల ప్రయోజనమే ధ్యేయంగా చేపట్టిన మున్నేరు కాలువ పూడికతీత పనులు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ప్రభుత్వ విప్, నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రత్యేక ఆదేశాల మేరకు ఈ పనులను అత్యంత వేగంగా పూర్తి చేయడం పట్ల స్థానిక రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.
?కాలువ పూడికతీత పనులు ముగిసిన సందర్భంగా నందిగామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కొట్టె హరికృష్ణ (బద్రి) మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు దుగ్గిదేవి గోపి కృష్ణ ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కాలువను అధికారికంగా ప్రారంభించారు. కాలువలో పూడిక పేరుకుపోవడం వల్ల అడ్డంకులు ఏర్పడి సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతుండేవారు. పూడికను పూర్తిగా తొలగించడంతో ఇప్పుడు నీటి ప్రవాహం సక్రమంగా సాగుతోంది. దీనివల్ల మున్నేరు నీటిపై ఆధారపడి వరి పంట సాగు చేస్తున్న వందలాది ఎకరాల భూములకు ఇకపై ఎలాంటి నీటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందనుంది.రైతుల సాగునీటి అవసరాలను వెంటనే గుర్తించి, సొంత నిధులతో ఈ పూడికతీత పనులను పర్యవేక్షించి పూర్తి చేయించిన ప్రభుత్వ విప్, శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య గారికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం, సాగునీటి సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని నందిగామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు కొట్టె హరికృష్ణ (బద్రి) ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దుగ్గిదేవి గోపి కృష్ణ, లస్కర్ బండారు మోహన్ రావు, తాటి బాబు, తాటి వెంకటేశ్వర్లు, బొమ్మిశెట్టి రామకృష్ణ, కొనగల ఏడుకొండలు, కూటమి నాయకులు మరియు పెద్ద ఎత్తున గ్రామ రైతులు పాల్గొన్నారు.



# బాలుర జూనియర్ కళాశాల మైదానం కు శంకుస్థాపన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి..

దేవరకద్ర సెప్టెంబర్ 6 ప్రజావిక్షణం

జిల్లా కేంద్రంలో బాలుర జూనియర్ కళాశాల మైదానంలో అధునాతన జిమ్, ప్లే ఎక్విప్‌మెంట్స్ రూ.25 లక్షల ముడా నిధులతో పనులకు ఆదివారం ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత, క్రీడాకారులకు మెరుగైన క్రీడా వసతులు కల్పించాలనే ఉద్దేశంతో మైదానంలో ఆధునిక జిమ్, వివిధ రకాల ప్లే ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటు చేయడంతో పాటు గ్రౌండ్‌కు ఫెన్సింగ్ కూడా నిర్మించేందుకు ముడా నిధులతో రూ.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి జిమ్, ప్లే ఎక్విప్‌మెంట్స్‌ను యువత, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. యువత ఆరోగ్యంగా, దృఢంగా ఉండాలంటే నిత్య వ్యాయామం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందని, యువత క్రీడల వైపు మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమతా శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, రమేష్ బాబు, తిరుమల వెంకటేష్, రామస్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ సీజే బెనహర్, నాయకులు మైత్రి యాదయ్య, పాలమూరు వాకర్స్ క్లబ్ సభ్యులు వెంకటకృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# బొల్లారం 272 డివిజన్‌లోని 'మాధవాని కుంట'ను కాపాడాలని జీహెచ్ఎంసీ డీసీకి వినతి





పటాన్ చేరు : సెప్టెంబర్ 6 (ప్రజావీక్షణం)

బొల్లారం జీహెచ్ఎంసీ 272 డివిజన్ పరిధిలోని 'మాధవాని కుంట'లోకి డ్రైనేజీ మరియు మురుగు నీరు చేరకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ బొల్లారం పట్టణ అధ్యక్షుడు కెజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ ని కోరారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ప్రవీణ్ కుమార్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తూ వినతి చేసారు.గతంలో తాగే నీటిని అందించిన ఈ మాధవన్ కుంట, నేడు మురుగు నీరు కలవడం వల్ల తీవ్రంగా కలుషితమవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బొల్లారం ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం ఇక్కడే చేస్తారని, అలాగే మన మహిళలు, అక్కచెల్లెళ్లు ఎంతో వేడుకగా బతుకమ్మ ఆడి ఈ కుంటలోనే సమర్పిస్తారని గుర్తుచేశారు.కుంటలోకి చేరుతున్న డ్రైనేజీ లైన్‌ను తక్షణమే వేరుచేసి (ప్రత్యేక పైప్‌లైన్ ద్వారా) మురుగు నీటిని బయటకు మళ్లించె చర్యలు చేపట్టాలనన్నారు.కుంట చుట్టూ జాలి (ఫెన్సింగ్) ఏర్పాటు చేసి, పరిసరాలను శుభ్రపరిచి కాపాడాలన్నారు.ఎలాంటి మురుగు నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చూపించి బొల్లారం ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలి.ఈ సమస్యపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని భారతీయ జనతా పార్టీ తరఫున బీజేపీ పట్టణ అధ్యక్షుడు కెజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కోరారు.

# ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీ ఏర్పాటు..

దేవరకద్ర సెప్టెంబర్ 6 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆయన పిలుపుమేరకు ఆదివారము నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఇంద్ర రాజు, అధికార ప్రతినిధిగా బంగిరాజు, ప్రధాన కార్యదర్శిగా నగేష్, ఉపాధ్యక్షులుగా అంబేద్కర్, మన్యం, వీరప్ప, కోశాధికారిగా వాసు, సహాయ కార్యదర్శిగా శివ రఘు, అంజన్న,శ్రీరాములు, ఎన్నుకున్నట్లు అధ్యక్షులు ఇంద్ర రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చిన్నప్ప, కౌన్సిలర్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా, కర్లపాలెం పోలీస్ స్టేషన్, ప్రెస్ నోట్, తేది:06.09.2026

## కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

## సరైన పత్రాలు లేని 38 అనుమానిత వాహనాలు సీజ్

## నేర నియంత్రణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడే ప్రధాన లక్ష్యం

## బాపట్ల ఇంచార్జ్ డిఎస్పి పి.జగదీష్ నాయక్

బాపట్ల : సెప్టెంబర్ 6 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని బాపట్ల ఇంచార్జ్ డిఎస్పి పి.జగదీష్ నాయక్ తెలిపారు.డీఎస్పీ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు సిబ్బందితో కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎట్రావారిపాలెం గ్రామంలో ఆదివారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.బాపట్ల ఇన్‌చార్జి డీఎస్పీ ఆధ్వర్యంలో కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎట్రావారిపాలెం గ్రామంలో బాపట్ల రూరల్ సీఐ హరికృష్ణ, కర్లపాలెం,చందోలు, వెదుళ్లపల్లి,బాపట్ల టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సబ్ డివిజన్ పరిధిలోని 50 మంది పోలీస్ సిబ్బందితో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సరైన పత్రాలు లేని 38 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 37 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో ఉన్నాయి. గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించి, వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.....నేర నియంత్రణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాల కట్టడే ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎట్రావారిపాలెం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గ్రామంలోని అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్తులు,ఇళ్లు, దుకాణాలు,పరిసర ప్రాంతాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, గంజాయి వంటి మత్తు పదార్థాల క్రయవిక్రయాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి లేదా గంజాయి వంటి మాదకద్రవ్యాల క్రయవిక్రయాలు గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 112 లకు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.




# శ్రీ గుబ్బల మంగమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు!

బుట్టాయగూడెం సెప్టెంబర్ 06 (ప్రజా వీక్షణం):

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కామవరం గ్రామ శివారులో అడవిలో వేంచేసి ఉన్నా గిరిజనుల ఆరాధ్య దైవంగా, అత్యంత శక్తివంతమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదివారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజల సుభిక్షం కోరుతూ ఆయన అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పుణ్యక్షేత్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ఆలయ ఈవో, కమిటీ సభ్యులు మరియు స్థానిక గిరిజన పెద్దలు వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో కొలువైన గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం గిరిజన అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు సమర్పించారు. అలాగే అమ్మవారి పవిత్ర శేషవస్త్రాన్ని ఘనంగా బహూకరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మీడియాతో మాట్లాడుతూ... పోలవరం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిపై, ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజన సోదరులందరిపై గుబ్బల మంగమ్మ తల్లి దైవిక ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాలు సుభిక్షంగా వర్ధిల్లి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని అమ్మవారిని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, రవాణా సౌకర్యాలు మరియు గుబ్బల మంగమ్మ క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా మరింత అభివృద్ధి చేసే అంశాలపై స్థానిక నాయకులు, ఆలయ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కూటమి నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు, గిరిజన పెద్దలు పాల్గొన్నారు.



# పోలీస్ ఉద్యోగాల శిక్షణకు స్క్రీనింగ్ టెస్ట్

- జిల్లా వ్యాప్తంగా 1216 దరఖాస్తులు
- 1030 మంది అభ్యర్థులు స్క్రీనింగ్ టెస్ట్ కు హాజరు
- పరీక్ష కేంద్రంగా కొత్తగూడెం సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్
- పర్యవేక్షించిన ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 6(ప్రజా వీక్షణం):**

తెలంగాణ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ సబ్-ఇన్స్పెక్టర్ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించింది. జిల్లా వ్యాప్తంగా ఈ ఉచిత శిక్షణ కోసం 1216 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 1030 మంది స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరయ్యారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేశారు. పరీక్ష ప్రశాంతంగా క్రమబద్ధంగా పారదర్శకంగా జరిగేలా పోలీస్ అధికారులు పర్యవేక్షించారు.జిల్లాలోని ఐదు సబ్-డివిజన్ల పరిధిలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. కొత్తగూడెం సబ్-డివిజన్‌లో సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్, పాల్వంచ సబ్-డివిజన్‌లో అనుబోస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్స్, ఇల్లందు సబ్-డివిజన్‌లో గవర్నమెంట్ హై స్కూల్ (జె.బి.ఎస్.), మణుగూరు సబ్-డివిజన్‌లో శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్, భద్రాచలం సబ్-డివిజన్‌లో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్లను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కొత్తగూడెంలోని సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించి పరీక్షా ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులకు సూచనలు చేశారు. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు సరైన మార్గదర్శకత్వం నాణ్యమైన శిక్షణ అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచిన అర్హులైన అభ్యర్థులకు కానిస్టేబుల్, సబ్-ఇన్స్పెక్టర్ నియామక పరీక్షలకు అవసరమైన రాత పరీక్షతో పాటు శారీరక దారుఢ్య పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరిచే విధంగా సమగ్ర శిక్షణ అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు.పోలీస్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో పాటు క్రమశిక్షణ నిరంతర సాధన ఉంటే లక్ష్యాన్ని తప్పకుండా చేరుకోవచ్చని పేర్కొన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిక్షణలో చురుకుగా పాల్గొని నియామక పరీక్షల్లో ప్రతిభ కనబరిచి పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణలో సబ్-డివిజన్ పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్లు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొని పరీక్షా ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.



# జిన్నారం మున్సిపల్ లో కాంగ్రెస్ ప్రభుత్వ 420 అమీలా బాకీ కార్డుల పంపిణీ







## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## జిన్నారం మునిసిపల్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల డిమాండ

**పటాన్ చేరు : సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం)**

ఈరోజు జిన్నారం మున్సిపల్ పరిధిలో నల్తూర్, కొడకంచి, ఉట్ల, దాదిగూడెం, మంగంపేట, జంగంపేట గ్రామాలలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల బాకీ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఇంటింటికి బాకి కార్డులు పంపిణీ చేస్తూ నిరసన కార్యక్రమలు తెలుపడం జరుగుతుంది అన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్దన్ గారు సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి గారు, మండల పార్టీ అధ్యక్షులు నాయకోటి రాజేష్ గారు, కౌన్సిలర్లు పూజారి రాజు, నాగరాజు, బత్తుల మహేష్ , ఆది రామకృష్ణ, శంకరప్ప శివరాజు, శ్రీశైలం, మల్లేశం , నరేందర్, గోవిందరాజు, రాజు, కృష్ణ, భీమ్రావు,కుమార్, వెంకటేష్ భాస్కర్, సాయి గౌడ్,నాగరాజు,వీరేష్, బిక్షపతి, మల్లేష్, భాస్కర్,మల్లేష్, మహేష్, విష్ణు, వెంకటేష్, శ్రీశైలం, మహేష్, రాజు, సత్యనారాయణ, వీరేష్,శ్రీకాంత్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



## ట్రాన్స్ఫార్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర సెప్టెంబర్ 6 ప్రజా వి క్షణం**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలో చిన్న చింతకుంట కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద చిన్నచింతకుంట మండలంకు చెందిన రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం 43 ట్రాన్స్ఫార్మర్లు మరియు ఏబీ స్విచ్ లు, వైర్లు, పోల్స్ ఎమ్మెల్యేపంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్, మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం పనిచేస్తోందనిఆయన అన్నారు.ప్రస్తుతం వర్షాలు అంతంత మాత్రంగానే ఉండటంతో పలువురు రైతులు బోర్లపై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారని, ఈ నేపథ్యంలో విద్యుత్‌కు సంబంధించిన సమస్యలు తలెత్తకుండా రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దేవరకద్ర నియోజకవర్గానికి సుమారు 800 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని



ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వం వెంటనే స్పందించి 800 ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేసిందనిఆయన పేర్కొన్నారు.ఇందులో భాగంగా దేవరకద్ర మండలానికి మొదటి విడతలో, ప్రస్తుతం రెండో విడతలో చిన్నచింతకుంట మండలానికి ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందజేస్తున్నామనిఆయన తెలియజేశారు.ట్రాన్స్ఫార్మర్ల పంపిణీకి సంబంధించి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో కార్యక్రమాలు నిర్వహించి రైతులకు అవసరమైన ట్రాన్స్ఫార్మర్లను ఎప్పటికప్పుడు అందజేస్తామనిఆయన పేర్కొన్నారు.ట్రాన్స్ఫార్మర్లతో పాటు వైర్లు, ఏబీ స్విచ్ లు, పోల్స్ తదితర అవసరమైన విద్యుత్ సామగ్రిని రైతులకు అందిస్తున్నామనిఆయన తెలిపారు.ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవరకద్ర నియోజకవర్గంలో రైతుల అవసరాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు 13 సబ్‌స్టేషన్ లకు శంకుస్థాపన చేసామని, దానికి సంబంధించిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయనిఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 500 ట్రాన్స్ఫార్మర్లను దేవరకద్ర నియోజకవర్గ రైతులకు అందజేశామనిఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్యాగమూర్తుల స్ఫూర్తితోనే సమాజ అభివృద్ధి

## చాకలి ఐలమ్మ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది

## ఆరుగొలనులో ఐలమ్మ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం):**

ఒక త్యాగం తరతరాలకు స్ఫూర్తినిస్తూ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అలాంటి మహోన్నత త్యాగానికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తాడేపల్లిగూడెం మండలంలోని ఆరుగొలను గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే నేటి సమాజం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, అటువంటిమహనీయులను స్మరించుకోవడం, వారి ఆశయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.చాకలి ఐలమ్మ త్యాగాలను ముందుగా గుర్తించి ఆమె పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముందు వరుసలో ఉంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఆమె గురించి ప్రస్తావించిన అనంతరం తాను కూడా చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర, ఆమె చేసిన పోరాటం గురించి మరింతగా తెలుసుకున్నానని చెప్పారు. మహిళా పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ అని ప్రశంసించారు. అనంతరం రజక సంఘం అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారంగా రూ.10 వేల విరాళాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈతకోట తాతాజీ, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ నరసిం సోమేష్, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ, రజక సంఘం గ్రామ అధ్యక్షులు పంగిడి ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు పంగిడి శివ సుబ్రహ్మణ్యం, నాయకులు కోలమూరి శ్రీనివాసు, అత్తిలి పోసుబాబు, పంగిడి పోసయ్య, ఆట్రగడ వెంకటేశు, ఆవిడ ఏడుకొండలు, ఆట్రగడ నరేష్, పంగిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కష్టాల్లో ఉన్న కుటుంబానికి అండగా

## అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీరామ్‌కు మరోసారి రూ.10 వేల ఆర్థిక సాయం

## మానవత్వంతో ముందుకొచ్చిన వడ్డీ రఘురామ్ నాయుడు



**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం)**

కష్టం ఎవరికొచ్చినా... అది తన కష్టమే అన్నట్టుగా స్పందిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు. కష్టాల్లో ఉన్న కుటుంబాలను ప్రేమగా, ఆప్యాయంగా పలకరించటమే కాకుండా తనవంతు సహాయ, సహకారాలు అందిస్తూ, బాధితుల కన్నీటిని తుడిచే ప్రయత్నం చేస్తున్నారు. ఆపదలో ఉన్న వారికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ, అవసరమైన సమయంలో ఆర్థికంగానూ, మానసికంగానూ కొండంత అండగా నిలుస్తున్నారు. వివరాల్లోకి వెళితే తాడేపల్లిగూడెం మండలంలోని అప్పారావుపేట గ్రామానికి చెందిన కుంచే శ్రీనివాస్ కుమారుడు శ్రీరామ్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య చికిత్స, మందుల ఖర్చులు కుటుంబంపై ఆర్థిక భారాన్ని మోపడంతో వారు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వడ్డీ రఘురామ్ నాయుడు గత ఆగస్టు నెలలో శ్రీరామ్ వైద్యానికి, మందుల ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చికిత్స కొనసాగుతున్న నేపథ్యంలో కుటుంబానికి మరింత ఆర్థిక భరోసా అవసరమని గుర్తించి ఈ నెలలోనూ మరో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని శ్రీరామ్ కు అందజేశారు. మానవసేవే మాధవసేవ అన్న మాటను ఆచరణలో చూపిస్తూ కష్టాల్లో ఉన్నవారికి చేయూతనివ్వడమే తన బాధ్యతగా భావిస్తున్నారు వడ్డీ రఘురాం నాయుడు. బాధలో ఉన్న కుటుంబాల వద్దకు వెళ్లి పరామర్శించడం, వారి సమస్యను తెలుసుకోవడం, సాధ్యమైనంత మేరకు సహాయం అందించడం ద్వారా తన సేవాభావాన్ని ఘనంగా చాటుకుంటున్నారు. అవసరమైన చోట నిశ్శబ్దంగా సహాయం చేయడానికే ప్రాధాన్యత ఇస్తున్న రఘురాం నాయుడు సేవా దృక్పథం పలువురి ప్రశంసలందుకుంటోంది. ఒక్కసారి సహాయం చేయడానికే మొహం చాటేసే ఈ రోజుల్లో వరసగా రెండోసారి సహాయం చేసి కష్టం తీరే వరకు తోడుగానిలవాలనే ఆలోచన రావటం ఆయన సేవా గుణానికి నిదర్శనం. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమనే సందేశాన్ని ఈ సహాయం చాటిచెప్పింది. పదవి కంటే సేవ గొప్పది... ప్రచారం కంటే మానవత్వం విలువైనది అన్నట్టుగా వడ్డీ రఘురాం నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటున్నాయి. కష్టకాలంలో తోడుగా నిలిచే మనిషే నిజమైన నాయకుడనే భావనకు రఘురాం నాయుడు నిలువెత్తు నిదర్శనమని పలువురు ప్రశంసల జల్లు కురిపిస్తుండటం విశేషం.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
07 సోమవారం సెప్టెంబర్ 2026
7
www.prajaveekshanam.in

# గోదావరి పుష్కరాల భక్తుల కోసం డార్మెంటరీ - నిర్మాణానికి రూ.1.50 కోట్లు





## - సకాలంలో పనులు పూర్తి చేయాలి

## - భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం):**

వచ్చే ఏడాది 2027 జూన్ - జులై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాల కు భద్రాచలం వచ్చే భక్తుల సౌకర్యా ర్థం డార్మెంటరీ హాల్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. గోదావరి పుష్కరాల కోసం భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గడిచిన భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంకు విచ్చేసి భక్తుల కొరకు ఈ డార్మెటరీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలి పారు. అందులో భాగంగా భద్రాచలం లోని అమ్మ సత్రం ప్రాంతం వద్ద దేవా దాయ-ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ 1.50 కోట్ల వ్యయంతో "డార్మెం టరీ జి ప్లస్ వన్ భవన్ " నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమాల ను నిర్వహించగా ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు. గో దావరి పరివాహక ప్రాంతాలలో నిర్వ హించే గోదావరి పుష్కరాలకు భక్తు లు హాజరవుతారని ముఖ్యంగా భద్రా చలం పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారని తెలిపారు. భక్తుల కు కనీస వసతులను కల్పించే ఉద్దేశం లో భాగంగా వారి వసతి కొరకు దేవాదాయ శాఖ తరపున ఈ డార్మెటరీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం ఈ పుష్కర పనులపై నిర్వహిస్తామని అధికారులు ఇది గమనించి పనిచేయాలని తెలిపారు. ఘాట్ నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ అధికారులు త్రాగునీటి సరఫరాను ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ అధికారులు రోడ్డు పనులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనం తరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుంద ని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రారంభించిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. ఏడు జిల్లాలో గోదావరి పుష్కర పనులు కొనసాగుతు న్నాయని ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న పనులు నాణ్యత ప్రమా ణాలు పాటిస్తూ వేగంగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో భద్రాచల ం ఈ.ఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు రమణ, కారం దుర్గారావు, వాణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి యువరాజు రూ.2.50 లక్షల విరాళం అభినందనీయం

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి దాతలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన ప్రజా, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్య విధానంలో (పి4) భాగంగా ప్రజల సహకారంతో కళాశాల నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి .విద్యాభివృద్ధిని లక్ష్యంగా చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక నిర్మాణ కార్యక్రమానికి తాడేపల్లిగూడెం మండలంలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఉప్పలపాటి యువరాజు రూ.2,50,000 విరాళాన్ని ఆదివారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతులమీదుగా కళాశాల నిర్మాణ కమిటీ సభ్యులకు స్థానిక కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనే సంకల్పంతో ఉప్పలపాటి యువరాజు అందించిన ఈ ఉదార సహకారం అభినందనీయమని కొనియాడారు.ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం సాకారం దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు చేపట్టిన ఈ నిర్మాణానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయగలమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, పసల కొండ, మద్దిపాటి రవితేజ, ఉట్టికూటి అబ్బు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఆరుగొలను ప్రజల దాహార్తి తీరుస్తా

## ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చుతా

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం)**

ఆరుగొలను గ్రామ ప్రజల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి దాహార్తిని తీర్చేందుకు అవసరమైన నిధు లు సమకూర్చుతామని తెలిపారు. తాడేప ల్లిగూడెం మండలం ఆరుగొలనులో ని కోట్లమ్మ ఆలయం సమీపంలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదివారం పరిశీలించారు. ట్యాంక్ నిర్మాణ ప్రస్తుత పరిస్థితిని, ఇప్పటివరకు జరిగిన పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్యాంక్ నిర్మాణాన్ని పూర్తిచేయడానికి సుమారు రూ.40 లక్షలు అవసరమవుతాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. పైపులైన్లు, సంపులు, ఫిల్టర్లు తదితర పనులు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. గ్రామ కూటమి నాయకులు తమ వంతు సహకారంగా రూ.10 లక్షలు సమకూర్చేందుకు ముందుకు రాగా, మిగిలిన రూ.30 లక్షలను నిధుల రూపంలో సమకూర్చి త్వరలోనే ట్యాంక్ నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రకటించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటని, ఎలాంటి జాప్యం లేకుండా పనులు చేపట్టి ప్రజల నీటి కష్టాలను తొలగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షుడు బాదం సత్తిబాబు, మాజీ సర్పంచ్ పీతల బుచ్చిబాబు, మాజీ ఉపసర్పంచ్ అడపా అప్పలరాజు, జనసేన గ్రామ అధ్యక్షుడు అడపా వీరన్నతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.





# అశ్వారావుపేట నియోజకవర్గంలో అట్టహాసంగా ‘1000 రోజుల ప్రజా పాలన’ వేడుకలు!





## దమ్మపేట టీటీడబ్ల్యుఆర్‌డీసీ బాలికల కళాశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం..

## విద్యార్థినులతో కలిసి కేక్ కట్ చేసి సహపంక్తి భోజనం చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, సెప్టెంబర్ 6:(ప్రజా వీక్షణం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ‘1000 రోజుల ప్రజా పాలన’ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఇందులో భాగంగా దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలోని టీటీడబ్ల్యుఆర్‌డీసీ బాలికల కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్‌ను నియోజకవర్గ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు.కళాశాల ప్రాంగణంలో విద్యార్థినుల కేరింతలు, కోలాహలం మధ్య ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో విద్యార్థినులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను ఆనందంగా పంచుకున్నారు.ఈ ప్రారంభోత్సవ వేడుకల అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కళాశాల విద్యార్థినులతో నేరుగా ముచ్చటించారు. వారి చదువుల గురించి, కళాశాలలో వస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థినులు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలను, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులకు కావలసిన అధ్యయన సామగ్రిని అందజేశారు. అంతటితో ఆగకుండా, విద్యార్థినులతో పాటు కింద కూర్చుని వారితో కలిసి సహపంక్తి భోజనం చేసి, ప్రభుత్వ ప్రజా పాలన అంటే ప్రజల మధ్యే ఉంటూ వారిలో మమేకం కావడమే అని నిరూపించారు.రాష్ట్ర మరియు యూనివర్సిటీ స్థాయి క్రీడా పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, పతకాలు సాధించిన కళాశాల విద్యార్థినులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వారిని శాలువాలతో సత్కరించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు. క్రీడల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనుకునే ప్రతిభావంతులైన క్రీడాకారిణులకు తన వంతు నుంచి ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఘనంగా హామీ ఇచ్చారు.కళాశాల మరింత అభివృద్ధి చెందేలా, విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేలా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు కీలక అభివృద్ధి హామీలను ప్రకటించారు. కళాశాలలో పెరుగుతున్న విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా తక్షణమే అవసరమైన అదనపు తరగతి గదులను కొద్ది రోజుల్లోనే యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ కోతలు లేదా అంతరాయాలు లేకుండా కళాశాలకు నిరంతరం విద్యుత్ సౌకర్యం అందుబాటులో ఉండేలా సౌర విద్యుత్ (సోలార్ పవర్) వ్యవస్థను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. అలాగే కళాశాల ఆవరణలో మరియు హాస్టల్ పరిసర ప్రాంతాలలో కొంతకాలంగా ఇబ్బందికరంగా మారిన కోతుల బెడదను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కళాశాల విద్యార్థినులు చదువులోను, ఇతర రంగాల్లోనూ సాధిస్తున్న అద్భుత విజయాలను రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లేలా త్వరలోనే ఒక జిల్లా స్థాయి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించి, విద్యార్థినుల ప్రతిభను అందరి సమక్షంలో అభినందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ అట్టహాస కార్యక్రమంలో అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వి. వెంకటరావు తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అలాగే కళాశాల ప్రిన్సిపాలు, అధ్యాపక బృందం, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్సీ రిజర్వేషన్‌ను 22 శాతానికి పెంచాలి

## ఏపీ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అలమండ వెంకట నరసింహారావు డిమాండ్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం)**



ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 15 శాతం నుంచి 22 శాతానికి పెంచాలని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు అలమండ వెంకట నరసింహా రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.దేశంలో ఎస్సీల జనాభా గణనీయంగా పెరిగిన నేపథ్యంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు కల్లూరి చెంగయ్య నేతృత్వంలో రిజర్వేషన్ పెంపు కోసం అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఢిల్లీ స్థాయిలో ఉద్యమాన్ని చేపట్టేందుకు జాతీయ అధ్యక్షుడు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.రిజర్వేషన్ అమలు చేసిన సమయంలో ఎస్సీల జనాభా సుమారు 75 లక్షలు ఉండగా, ప్రస్తుతం జనాభా భారీగా 15 కోట్లకు పెరిగిందని, అయినప్పటికీ రిజర్వేషన్ శాతంలో మాత్రం తగిన మార్పు జరగలేదని అలమండ వెంకట నరసింహారావు అన్నారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్లను పెంచాలని కోరారు. రాష్ట్రంలో 5 శాతం జనాభా కలిగిన ఓబీసీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, అధిక జనాభా కలిగిన ఎస్సీల విషయంలో మాత్రం అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో అంటరానితనం, కుల వివక్ష ఇంకా కొనసాగుతున్నాయని, సామాజిక సమానత్వం సాధించేందుకు ప్రభుత్వాలు మరింత చొరవ చూపాలని కోరారు. ఈ ప్రకటనలో మాల మహానాడు జాతీయ కార్యవర్గ సభ్యుడు గెడ్డం అచ్చిబాబు, జిల్లా కార్యదర్శి సుంకర ప్రియబాబు, తాడేపల్లిగూడెం నియోజకవర్గ అధ్యక్షుడు దండే కన్నబాబు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లంపల్లి సుభాకర్ తదితరులు ఉన్నారు.

# హామీలు ఇచ్చారు.. ఓట్లు అడిగారు.. అధికారంలోకి వచ్చారు.. హామీలు మాత్రం ఎక్కడ....

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తీవ్రస్థాయిలో ఫైర్...

## 'కాంగ్రెస్ బాకీ కార్డులు'తో ప్రజల హామీలను గుర్తు చేసిన బీఆర్ఎస్..

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 06 (ప్రజావీ క్షణం న్యూస్ )**

కొమురం భీం అసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం బారెగూడ గ్రామంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం బెజ్జూరు మండలం బారేగూడ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేసి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మహిళలు, రైతులు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని కోనప్ప ఆరోపించారు. మహిళలకు నెలకు రూ. 2,500, వృద్ధులకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000 పెన్షన్, రైతు భరోసా, రైతులకు రూ. 500 బోనస్, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా, కల్యాణలక్ష్మి కింద తులం బంగారం వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని కోనప్ప డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు, హామీల అమలుపై బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, కోనేరు కోనప్ప అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడ పశ్చిమ నియోజకవర్గ నూతన పార్టీ కార్యాలయం ఘన ప్రారంభం!

**నందిగామ, సెప్టెంబర్ 6 (ప్రజా వీక్షణం):**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, మరియు ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పలువురు ప్రముఖ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతన కార్యాలయం ఏర్పాటు ద్వారా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలు మరింత విస్తృతంగా సాగుతాయని, ప్రజలకు మరియు కార్యకర్తలకు ఇది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని నాయకులు అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, అభిమానులు మరియు కార్యకర్తలు ఉత్సాహంగా పాలుపంచుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# వంజిరిలో భక్తి వెల్లువ.. 36 గంటల భజనతో మార్మోగిన హనుమాన్ ఆలయం

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: సెప్టెంబర్ 06 (ప్రజావీ క్షణం న్యూస్)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం వంజిరి గ్రామంలోని శ్రావణమాసం సందర్భంగా హనుమాన్ మందిరం ముప్పై ఆరు గంటల నిరంతర భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై హనుమంతుడిని భక్తితో కొలిచారు. భజనలు, ఆధ్యాత్మిక గీతాలతో హనుమాన్ ఆలయ పరిసరాలు మార్మోగగా.. గ్రామంలో భక్తి వాతావరణం నెలకొంది. గ్రామస్తులంతా ఏకతాటిపైకి వచ్చి సంప్రదాయాన్ని కొనసాగించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎస్సై సందీప్ కుమార్, హాజరై భక్తులను అభినందించారు. గ్రామ ఉపసర్పంచ్ భరత్, గ్రామ పెద్దలు దుర్గయ్య, గోవిందు, తిరుపతి, విజయ్తో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తి, ఐక్యత, సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ కార్యక్రమం వంజిరి గ్రామంలో ప్రత్యేకతను చాటింది.



# కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి: టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి

## జీలుగుమిల్లిలో ఘనంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలి

## కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి కావడంతో విస్తృత ప్రచారం

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా

**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 6:(ప్రజా వీక్షణం)**

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, ప్రజల భవిష్యత్తుకు పూర్తి భరోసా లభిస్తుందని టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి స్పష్టం చేశారు. ఆదివారం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని అంకన్నగూడెంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ రెండేళ్ల కాలంలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సుంకవల్లి సాయి మీడియాతో మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు వెళ్తున్న తమకు ప్రజల నుంచి అపూర్వమైన ఆదరణ లభిస్తోందని



తెలిపారు. ప్రతి కుటుంబంలోనూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏదో ఒక సంక్షేమ పథకం అందుకున్న లబ్ధిదారులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేష్ ప్రజల సంక్షేమం కోసం కొత్త కొత్త పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తుండటం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని సాయి తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు సోయం శేఖర్, ఏఎంసి డైరెక్టర్ గద్దె సుబ్రమణ్యం, బోలగాని అఖిల్, ఉండవల్లి కిరణ్, సుంకవల్లి రాజేష్ చౌదరి, బి. వంశీతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీసీబీపై ఇమ్రాన్ ఖాన్ కుమారుల తీవ్ర విమర్శలు.. లార్డ్స్ టెస్టు వివాదంపై ఫైర్

## లార్డ్ టెస్టు వివాదంపై పీసీబీని తప్పుబట్టిన ఇమ్రాన్ ఖాన్ కుమారులు

## తమ ఇంటర్వ్యూ ప్రసారం ఆపాలని పీసీబీ బెదిరించిందన్న ఆరోపణ

## పీసీబీ తమను తాము ఫూల్స్‌గా మార్చుకుందని ఘాటు వ్యాఖ్య

## జైల్లో ఇమ్రాన్‌ను నెమ్మదిగా చంపేయాలని చూస్తున్నారన్న సంచలన ఆరోపణ

## తండ్రి ఆరోగ్య పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సులేమాన్, ఖాసిం

పాకిస్థాన్ మాజీ ప్రధాని, క్రికెట్ దిగ్గజం ఇమ్రాన్ ఖాన్ కుమారులు సులేమాన్, ఖాసిం.. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన లార్డ్స్ టెస్టు సందర్భంగా పీసీబీ వ్యవహరించిన తీరును తప్పుబడుతూ, వారు తమను తాము ఫూల్స్‌గా మార్చుకున్నారని ఘాటుగా విమర్శించారు.ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టు మొదటి రోజు, స్కై స్పోర్ట్స్ ఛానెల్‌లో ఇమ్రాన్ కుమారులు సులేమాన్, ఖాసింల ఇంటర్వ్యూ ప్రసారమైంది. మాజీ ఇంగ్లండ్ కెప్టెన్ మైఖేల్ అథర్టన్ నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలో, వారు జైల్లో ఉన్న తమ తండ్రి క్షీణిస్తున్న ఆరోగ్యం, జైలు పరిస్థితులపై మాట్లాడారు. ఈ ఇంటర్వ్యూ ప్రసారాన్ని నిలిపివేయకపోతే లంచ్ విరామం తర్వాత బరిలోకి దిగబోమని పీసీబీ బెదిరించినట్లు వార్తలు వచ్చాయి. ఈ వివాదంపైనే ఇమ్రాన్ కుమారులు స్పందించారు."వారు (పీసీబీ) తమను తాము పూర్తిగా ఫూల్స్‌గా మార్చుకున్నారు" అని ఖాసిం వ్యాఖ్యానించారు. పీసీబీ స్పందన చూసి షాక్‌కు గురయ్యానని సులేమాన్ అన్నారు. "మా ఇంటర్వ్యూను తొలగించాలని పీసీబీ కోరడం వారి పరిధిలో లేదు. మేం మాట్లాడింది రాజకీయాల గురించి కాదు, మానవతా దృక్పథంతో ఆయన ఆరోగ్యం గురించే" అని సులేమాన్ వివరించారు.పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నేపథ్యంలో, ఇమ్రాన్ భద్రతపై ఆయన కుమారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "జైల్లోనే ఆయన్ను చంపేయాలని వారు స్పష్టంగా చూస్తున్నారు. వీలైనంత రహస్యంగా ఆయన్ను నిశ్శబ్దం చేసి, నెమ్మదిగా కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తున్నారు''

# వడ్డి రఘురామ్ నాయుడు సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్న జనసేన నాయకులు

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 6 ( ప్రజా వీక్షణం )**



తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా బలం చేకూరింది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్న వేళ గ్రామానికి చెందిన పలువురు జనసేన నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం స్థానికంగా రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పడాల గ్రామంలో పార్టీ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డి రఘురామ్ నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలతో స్థానిక కార్యాలయంలో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు నాయకత్వం, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై స్పందిస్తున్న తీరు, పార్టీ కోసం చేస్తున్న కృషికి ఆకర్షితులైన పడాల గ్రామానికి చెందిన జనసేన నాయకులు కమిశెట్టి మురళి, ఆధురి దుర్గాప్రసాద్, చావ్వకుల గణేష్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు వడ్డి రఘురామ్ నాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వడ్డీ రఘురాం నాయుడు మాట్లాడుతూ పార్టీలోకి కొత్తగా చేరిన నాయకులు, స్థానిక కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. పార్టీలో చేరిన జనసేన నాయకులు కమిశెట్టి మురళి, ఆదురి దుర్గాప్రసాద్, చవ్వాకుల గణేష్ మాట్లాడుతూ వడ్డి రఘురామ్ నాయుడు నాయకత్వంపై నమ్మకంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలతో కలిసి సమష్టిగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పడాల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

# శివుడి సేవకై అదృశ్యమైన మహిళ

## -భీమిలీ స్టేషన్లో కేసు నమోదు

**విశాఖ/భీమిలి/ మధురవాడ( ప్రజా వీక్షణం ప్రతినిధి)సెప్టెంబర్ 6:**



గ్రేటర్ విశాఖ భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. ఈ మేరకు భీమిలి సీఐ దివాకర్ యాదవ్ ఆదివారం వివరాలు తెలియజేశారు. భీమిలి పోలీస్ స్టేషన్ పరిధి అప్పికొండ వీధికి చెందిన అప్పికొండ మౌనిక (26) కొంతకాలంగా ఆధ్యాత్మికత వైపు మొగ్గు చూపుతూ స్థానిక శివాలయానికి తరచూ వెళుతుండేది. శనివారం సాయంత్రం దేవాలయానికి వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుండి బయటకు వెళ్లింది. అయితే ఆ తర్వాత తాను పరమశివునికి అంకితమయ్యానని, మిగిలిన శేష జీవితాన్ని శివుని సేవలో గడిపేందుకు కోయంబత్తూరు వెళ్తున్నట్లు భర్తకు సందేశం పంపి కనిపించకుండా పోయిందని పోలీసులు తెలిపారు.కుటుంబ సభ్యులు బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో భీమిలి పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.మౌనిక ఆచూకీకి సంబంధించిన సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్ లేదా భీమునిపట్నం పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని సీఐ దివాకర్ యాదవ్ కోరారు.

# రెడ్డివారిపాలెంలో రక్తపింజరి పాము కలకలం: సురక్షితంగా బంధించిన స్నేక్ క్యాచర్!

**ముమ్మిడివరం, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని రెడ్డివారిపాలెం ప్రాంతంలో నివాస గృహాల సమీపంలో ఉన్న ఒక కొబ్బరితోటలో ప్రమాదకరమైన రక్తపింజరి పాము ప్రత్యక్షం కావడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. జనావాసాలకు అతిచేరువలో పొంచివున్న ఈ విషసర్పం ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందోనని భయపడిన అక్కడి ప్రజలు, వెంటనే అప్రమత్తమై ప్రముఖ స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు సమాచారం అందించారు. పిలుపునందుకుని తక్షణమే ఘటనా స్థలానికి చేరుకున్న గణేష్ వర్మ, తన నైపుణ్యంతో ఆ రక్తపింజరిని ఎవరికీ ఎటువంటి హాని కలగకుండా సురక్షితంగా బంధించారు. అనంతరం ఆ పామును అటవీ శాఖ అధికారుల సమక్షంలో సమీప అటవీ ప్రాంతంలో సురక్షితంగా విడిచిపెట్టారు. అత్యంత విషపూరితమైన ఈ సర్పం నుంచి తమకు ముప్పు తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకోవడమే కాకుండా, సమయానికి స్పందించి పామును పట్టుకున్న స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఒక త్యాగం చరిత్రలో నిలిచిపోతుంది...

## ఆరుగలను చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 6 ప్రజా వీక్షణం విలేఖరి**

ఒక త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని అలాంటి త్యాగానికి ప్రత్యేకగా నిలిచిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ లో పాల్గొనడం తన అదృష్టమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితమే నేటి సమాజం అభివృద్ధి చెందిందని అలాంటి త్యాగమూర్తులను స్మరించుకోవడం మన ధర్మం అన్నారు. చాకలి ఐలమ్మను ముందుగా గుర్తుచేసి స్మరించుకున్న వ్యక్తి జనసేన ని పవన్ కళ్యాణ్ అని ఆయన చెప్పినప్పుడే ఆమె జీవిత చరిత్ర స్టడీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన రజక సంఘానికి రూ 10,000 విరాళం అందించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈతకోట తాతాజీ, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరసిం సోమేష్, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోరజక సంఘ గ్రామ అధ్యక్షులు పంగిడి ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు పంగిడి శివ సుబ్రహ్మణ్యం, నాయకులు కోలమూరి శ్రీనివాసు, అత్తిలి పోసుబాబు, పంగిడి పోసయ్య, అట్రగడ వెంకటేశు, ఆవిడ ఏడుకొండలు, అట్రగడ నరేష్, పంగిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మొదటి రోజు ప్రారంభమైన జగ్గయ్యపేట పట్టణం లో గడపగడపకు ప్రజా పోరుబాట

## ప్రజా సమస్యలపై ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకున్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 06 ప్రజా వీక్షణం ప్రతినిధి:**




ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాడే లక్ష్యంతో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన'గడపగడపకు ప్రజా పోరుబాట' కార్యక్రమం ఆదివారం ఉదయం జగ్గయ్యపేట పట్టణంలో ఘనంగా ప్రారంభమైంది.జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట పట్టణంలోని 13వ వార్డులో శ్రీ మహాలక్ష్మి వెండి దేవాలయం వద్ద పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. అనంతరం వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మమేకమై, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ, వీధి దీపాలు, విద్యుత్, తాగునీటి సమస్యలపై ప్రజలు తన్నీరు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.ముఖ్యంగా 13వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీ బిందెలతో తమ ఇబ్బందులను తన్నీరు నాగేశ్వరరావు కి చూపిస్తూ తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను వివరించారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని కూడా అందించలేని పరిస్థితి నెలకొనడం బాధాకరమని, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడంతో పాటు, ప్రతి వార్డులో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా పోరాటాన్ని కొనసాగిస్తుందని తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్, 13వ వార్డు అధ్యక్షులు ఆటిపాముల వెంకన్న, 22వ వార్డు అధ్యక్షులు షేక్ జుబేర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగర గ్రామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన పోటో షూట్.







**కపిలేశ్వరపురం సెప్టెంబర్ 6 ) ప్రజా వీక్షణం విలేఖరి):**

తూర్పు గోదావరి జిల్లా కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో కొలువైన సుబ్రహ్మణ్యం స్వామి , ఉయ్యాల జంపాల , శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం ల వద్ద శ్రీ శివ సాయి కూచిపూడి నృత్యం కళాకారిణి లు పోటో షూట్ నిమిత్తం నృత్య ప్రదర్శనలు చేశారు.కపిలేశ్వరపురం మండల మాజీ ఎంపీపీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్ టి సి విజయనగరం జోన్ మాజీ చైర్మన్ నెక్కంటి బాల కృష్ణ సౌజన్యం తో నృత్య ప్రదర్శనలు పోటో షూట్ నిర్వహించినట్లు రాజమహేంద్రవరం నగరానికి చెందిన శ్రీ శివ సాయి కూచిపూడి నృత్యం కళా క్షేత్రం నిర్వాహకురాలు తణుకు సాయి మాధవి మీడియా కు వివరించారు. ఇంతవరకూ మా నృత్య కళా క్షేత్రం లో రెండు వందల మంది కళాకారిణిలు కూచిపూడి నృత్యం లో శిక్షణ పొందినట్లు తెలిపారు. అక్టోబర్ 23,24, 25వ, తేదీలు లో రాజమండ్రి ఆనంకళాక్షేత్రం లో కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఉన్నాయని, ఈ నృత్య ప్రదర్శన లో తన కుమార్తె పాల్గొంటుందని వాకతిప్ప గ్రామం మాజీ సర్పంచ్ , బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు కొరిపిల్ల వెంకట నాగ స్రవంతి తెలియచేశారు. అంగర గ్రామంలో గల దేవాలయాల్లో నృత్య ప్రదర్శన పోటో షూట్ కి అనుమతించిన ఆలయ కమిటీ వారుకి కొరిపిల్ల వెంకట నాగ స్రవంతి ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు కూటమి సమర శంఖం





## విజయమే లక్ష్యంగా రామచంద్రపురంలో కూటమి శ్రేణుల సమాయత్తం

## మంత్రి సుభాష్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్

**రామచంద్రపురం, సెప్టెంబర్ 6 ( ప్రజా వీక్షణం విలేకరి)**

రానున్న మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని రామచంద్రపురం పట్టణంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తమయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా స్థానిక గుబ్బలవారి పేటలో "కూటమి ప్రభుత్వం ఆత్మీయ సమావేశం" నిర్వహించారు.ఈ సమావేశానికి 24, 25, 26,27, 28 వార్డులకు చెందిన కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాయకులు, కార్యకర్తల్లో ఎన్నికల ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ... రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి అత్యధిక వార్డులను ఏకగ్రీవం చేసుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ఐక్యతే మన బలం.. ప్రజల విశ్వాసమే మన విజయానికి పునాది అని పేర్కొన్నారు.మంత్రి వాసంశెట్టి సుభాష్ 250 కోట్ల రూపాయలతో రామచంద్రపురం పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సత్యం కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ... కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి ఎన్నికలను సమష్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వార్డు స్థాయి నుంచి ప్రతి కార్యకర్త ఎన్నికల సైనికుడిగా పనిచేస్తే కూటమి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని, అభివృద్ధిని కోరుకునే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి అభ్యర్థులు పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.అభివృద్ధి చేసిన నాయకత్వం ఒకవైపు.. అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు మరోవైపు. రామచంద్రపురం ప్రజలు అభివృద్ధి వైపే నిలబడతారన్న నమ్మకం తమకు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, దంగేటి గౌరీ శంకర్, కట్టా నాగేశ్వరరావు, కంచుమర్తి బాబురావు, పదం శ్రీరామచంద్రమూర్తి, గుబ్బల వెంకటరమణ, వాసంశెట్టి బాల, కుడుపూడి ఫణి తేజ, కొండ్రెడ్డి శ్రీనివాసరావు, దొమ్మలపాటి విజయలక్ష్మి, చింతాకుల ప్రకాష్, నల్లా సుధాకర్, మట్ట భద్రరావు, దంగేటి వీరభద్రరావు, ఆయా వార్డుల ముఖ్య నాయకులు , పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎండాడలో రూ.9 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గంటా

## -చంద్రంపాలెం ఫుటోవర్ బ్రిడ్జి, వెండర్ జోన్ పనులు ఆలస్యంపై ఆగ్రహం

**విశాఖ/ఎండాడ/ మధురవాడ( ప్రజా వీక్షణం ప్రతినిధి) సెప్టెంబర్ 6:**

గ్రేటర్ విశాఖ 8వ వార్డు పరిధిలో రూ.9 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ మధురవాడ జోన్‌లో మౌలిక సదుపాయాల కల్పన కోసం మొత్తం రూ.1,375 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. 22 వేల ఇళ్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ల కోసం రూ.650 కోట్లతో, 25 వేల ఇళ్లకు నిరంతర తాగునీటి సరఫరా కోసం రూ.725 కోట్లతో చేపట్టిన రెండు భారీ ప్రాజెక్టులు 2028 నాటికి అందుబాటులోకి వస్తాయని వివరించారు ఎండాడ హైవే నుండి బీచ్ రోడ్డు వరకు రూ.4.30 కోట్లతో రోడ్డు విస్తరణ, బ్యూటిఫికేషన్ కోసం రూ.1.50 కోట్లు, గీతం 100 అడుగుల రోడ్డు నుండి టి.ఎస్.ఆర్ వేదిక మీదుగా శ్రీరామ్ ప్రాపర్టీస్ వరకు రూ.1.50 కోట్లతో రోడ్డు అభివృద్ధి మరియూ వివిధ ప్రాంతాల్లో సీసీ డ్రెయిన్లు, కల్వర్టులు, మోడ్రన్ టాయిలెట్ల కోసం రూ.1.12 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ఇంకో రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ ప్రజలకు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే వెండార్ జోన్, చంద్రంపాలెం బ్రిడ్జి పనుల్లో జాప్యంపై అధికారులపై ఎమ్మెల్యే గంటా ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు ఇతర అధికారులు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టుపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, చెట్టిపల్లి గోపీ, దొరబాబు, మొల్లి లక్ష్మణరావు, పోతిన శివ, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్లో మాకు న్యాయం జరగడం లేదు

## పెదబొడ్డు వెంకటాయపాలెం గ్రామస్తుల ఆవేదన

**సెప్టెంబర్ 6 ( ప్రజా వీక్షణం విలేఖరి):**

తాళ్లరేవు మండలం కోరంగి పోలీస్ స్టేషన్లో మాకు న్యాయం జరగడం లేదంటూ కోరంగి పంచాయితీ పెదబొడ్డు వెంకటాయపాలెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కోరంగి పంచాయతీ సీతారాంపురం గుడ్డివాని తూము సెంటర్ వినాయకుని గుడి వద్ద ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో గ్రామ పెద్దలతో కలిసి పలువురు గ్రామస్తులు మాట్లాడారు. గ్రామానికి చెందిన పాలెపు సతీష్ అనే వ్యక్తి పలు నేరాలకు పాల్పడుతున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు కోరంగి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు. ఆగస్టు 16వ తేదీన గ్రామంలో మోటారుసైకిల్ దొంగతనం జరిగిందన్నారు. అలాగే మల్లాడి నూకరాజు కి చెందిన తాటాకు ఇల్లు దగ్ధం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన పాలెపు, నరసింహమూర్తి పై హెడ్లెస్ బ్లేడ్ తో దాడి చేసిన ఘటన, వనమాడి చిన్న గంగాధరరావు పై కూల్ డ్రింక్ తో దాడి చేసిన ఘటన, ఓలేటి ప్రసాద్ కు చెందిన పల్సర్ బైకు దొంగతనానికి గురైన ఘటనలో ప్రత్యక్షంగా పాలెపు సతీష్ అనే వ్యక్తికి సంబంధం ఉందని ఫిర్యాదులు చేశామన్నారు. ఇతర ప్రాంతాల నుంచి గంజాయి గ్రామంలోకి తీసుకువచ్చి గంజాయి సేవించడం, గ్రామంలో గంజాయి అమ్మడం చేస్తున్నాడని తెలిపారు. వీటిని ఎవరైనా ఖండిస్తే వారిపై ఆ వ్యక్తి దాడి చేస్తున్నాడని అన్నారు. దీనివల్ల గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామన్నారు. కోరంగి పోలీస్ స్టేషన్లో డబ్బులు ఇచ్చిన వారికే న్యాయం జరుగుతుందని, పేదల గోడు పట్టించుకోవడంలేదని ఆరోపణ చేశారు. ఈ సమివేశంలో గ్రామస్తులు పొన్నాడ సత్యనారాయణ, రేకాడి సత్తిబాబు ఎల్. నూకరాజు, ఎం వీరబాబు, కె. వీరబాబు,పి. ఈశ్వరరావు గ్రామ పెద్దలు మల్లాడి వీరబాబు, మల్లాడి నూకరాజు, పొన్నాడ సూరిబాబు, అంకాడి నూకరాజు పలువురు యువకులు పాల్గొన్నారు. దీనిపై కోరంగి ఎస్ఐ పి సత్యనారాయణ వివరణ కోరగా పెదబొడ్డు వెంకటాయపాలెం కు చెందిన పాలెపు సతీష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయడం జరిగిందని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వంగవీటి రంగా: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు!

**రావులపాలెం, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

రావులపాలెం మండలం పొడగట్లపల్లి శివారు జనిపిరెడ్డిపాడులో నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఆకుల రామకృష్ణలతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ, కేవలం ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ, నిరుపేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి రంగా చేసిన సేవలు ఆయనను ప్రజల గుండెల్లో చిరస్మరణీయ నాయకుడిగా నిలిపాయని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం రంగా సాగించిన పోరాటం తరతరాలకూ ఆదర్శప్రాయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన రంగా అభిమానులు, కాపు సామాజికవర్గ ప్రముఖులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని రంగా స్మృత్యంజలి ఘటించారు.



# పేదలకు వరంలా కాట్రేనికోన ఉచిత వైద్య శిబిరం: ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు!

**కాట్రేనికోన, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

కాట్రేనికోన మండల కేంద్రంలోని ఎంపీపీ స్కూల్లో పి ఎస్ ఎన్ రాజు సౌజన్యంతో శ్రీ సత్య సాయి సేవా సంస్థలు, హైదరాబాద్ ఏషియన్ వేస్క్యులర్ హాస్పిటల్ మరియు సుశ్రుత ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వేస్క్యులర్ (వెరికోస్ వెయిన్స్), కంటి వైద్య శిబిరాన్ని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల మాట్లాడుతూ... ఖరీదైన కార్పొరేట్ వైద్య సేవలను గ్రామీణ ప్రాంత పేద ప్రజల ముంగిటకే ఉచితంగా తీసుకురావడం ఎంతో అభినందనీయమని, ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా సుశ్రుత ఫౌండేషన్, ఏషియన్ హాస్పిటల్స్ బృందం చేసిన ఈ కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఈ శిబిరంలో ఇద్దరు నిపుణులైన వైద్యులు 96 మందికి వెరికోస్ వెయిన్స్ పరీక్షలు, 94 మందికి కలర్ డ్రాప్లర్ పరీక్షలు నిర్వహించి, తీవ్ర సమస్యతో బాధపడుతున్న 46 మందిని లేజర్ ట్రీట్మెంట్ ఆపరేషన్ కొరకు ఎంపిక చేశారు; వీరందరినీ ఈ నెల 10వ తేదీన ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్ తరలించి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా లేజర్ ఆపరేషన్లు చేయించనున్నారు. అదేవిధంగా రాజమండ్రి పరమహంస యోగానంద సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కంటి వైద్య శిబిరంలో 155 మందికి ఉచిత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడంతో పాటు, 40 మందికి కళ్లజోళ్లు అందజేసి, మరో 20 మందిని ఉచిత సర్జరీల కోసం రాజమండ్రి ఆస్పత్రికి తరలించారు. ఈ సేవా యజ్ఞంలో జిల్లా అధ్యక్షులు కొండబాబు, డాక్టర్ జి. ప్రభాకర్, రాంబాబు, పెన్మెత్స రామరాజు, మూర్తి, దాట్ల పవన్, కాట్రేనికోన మండల టిడిపి అధ్యక్షులు చెల్లి సురేష్, సుభాష్, రామరాజు మరియు అమలాపురం, యానాం సేవాదళ్ ప్రతినిధులు పాల్గొన్నారు. విలేకరి రాజు ఆధ్వర్యంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన రోగులందరికీ ఉచిత భోజన వసతి కల్పించి శిబిరాన్ని జయప్రదం చేశారు.



# సెప్టెంబర్ 7 నుండి కొత్త పెన్షన్ల దరఖాస్తులు!

**కాట్రేనికోన, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఖరారు చేసిన విధి విధానాల ప్రకారం అర్హులైన లబ్ధిదారుల నుండి కొత్త పెన్షన్ల స్వీకరణ ప్రక్రియ సెప్టెంబర్ 07 (సోమవారం) నుండి ప్రారంభం కానుందని కాట్రేనికోన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16వ తేదీ వరకు కొనసాగే ఈ దరఖాస్తు ప్రక్రియను లబ్ధిదారులు తమ పరిధిలోని 'స్వర్ణ గ్రామం' (గ్రామ సచివాలయం) కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని, దరఖాస్తు పూర్తి చేసిన అనంతరం సిబ్బంది నుండి తప్పనిసరిగా రసీదు పొందాలని ఆయన సూచించారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల తదితర పెన్షన్లకు అర్హత కలిగి ఉండి, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు సదరం సర్టిఫికెట్ (దివ్యాంగులకైతే) వంటి అవసరమైన ధృవీకరణ పత్రాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా భావించి, కేంద్రాలకు వచ్చే వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధి అధికారులు (పీడీవోలు) మరియు స్వర్ణ గ్రామ సిబ్బంది సమిష్టి బాధ్యతతో నిర్దేశిత కార్యాచరణ ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశించారు.

# నాగ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పి.గన్నవరం వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్!

**అయినవిల్లి, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెంట నాగ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పి. గన్నవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్ మరియు అయినవిల్లి జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు పరామర్శించారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం కొండుకుదురు గ్రామపంచాయతీ పరిధిలోని కొండుకుదురు లంకలో తన స్వగృహం వద్ద నాగ శ్రీనివాస్ తల్లి ధనలక్ష్మి ఆకస్మిక మృతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శించిన వారిలో పెన్ షాట్ దినపత్రిక ప్రతినిధి, జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు గుర్రం రాంబాబు, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాస్, పొట్టిలంక మాజీ సర్పంచ్ కోనే చంద్రశేఖర్, పెట్టా జగన్, గుర్రాల చిట్టిబాబు, త్సవటపల్లి నాని, పలువురు బంధుమిత్రులు, గ్రామస్తులు, అభిమానులు తమ సంతాపాన్ని తెలియజేశారు.



# మహిళా రక్షణ, సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన!

**అమలాపురం, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

అమలాపురం పట్టణం వడ్డిగూడెంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు మహిళలపై జరిగే నేరాలు, సైబర్ మోసాలపై పట్టణ సీఐ వీరబాబు ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించేటప్పుడు బాలికలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచిత వ్యక్తులతో పంచుకోకూడదని సూచించారు. స్మార్ట్‌ఫోన్ల వాడకంలో సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, కాలేజీల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వేధింపులు లేదా ఏదైనా అత్యవసర ఆపద సమయాల్లో విద్యార్థినులు భయపడకుండా వెంటనే 'డయల్ 112' నంబరుకు ఫోన్ చేసి పోలీసుల రక్షణ పొందాలని, దిశ యాప్ వంటి సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది, హాస్టల్ వార్డెన్లు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆరుగలను ప్రజల దాహార్తి తీరుస్తా...

## ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 6 ప్రజా వీక్షణం విలేఖరి**

గత ప్రభుత్వంలో నిర్మించిన ఆరుగలను ఓవర్ హెడ్ ట్యాంక్ మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు మంచినీటికి ఇబ్బంది పడుతున్నారని ఆ ఇబ్బందిని తీర్చేందుకు నిధులు అందిస్తానని ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను కోట్లమ్మ ఆలయ సమీపంలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఓవర్ హెడ్ ట్యాంకు వద్దకు గ్రామానికి చెందిన కూటమి నాయకులు ఎమ్మెల్యేని తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన ట్యాంకు పరిస్థితిని పరిశీలించి ట్యాంకు నిర్మాణానికి మరో 40 లక్షలు ఖర్చు అవుతుందని ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు తెలియజేయడంతో ఏ ఏ పనులు చేయాలో ఆరా తీశారు. ట్యాంక్ నిర్మాణం పూర్తి కావడానికి పైపులైను సంపు ఫిల్టర్లు కావాలని తెలియజేశారు. దీంతో గ్రామ కూటమి నాయకులు తమ వంతుగా 10 లక్షలు సమకూరుస్తామని తెలపగా మరో 30 లక్షలు నిధులు తీసుకొచ్చి ట్యాంకు పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, సొసైటీ అధ్యక్షులు ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ, నేటి సంఘం అధ్యక్షుడు బాదం సత్తిబాబు, మాజీ సర్పంచ్ పీతల బుచ్చిబాబు, మాజీ ఉప సర్పంచ్ అడపా అప్పలరాజు, జనసేన గ్రామ అధ్యక్షుడు అడపా వీరన్న, కూటమి నాయకులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
07 సోమవారం సెప్టెంబర్ 2026
11
www.prajaveekshanam.in

# రాయల్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే

నర్సాపురం సెప్టెంబర్ 6 ప్రజా వీక్షణం విలేకరి

రాయల్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే పురస్కరించుకుని 40 మంది అధ్యాపకులకు టీచర్లకు ఘన సన్మానం చేసి మెమొంటో బహుకరించారు. ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమంలో యర్రం శెట్టి దేవేంద్ర ఫణి సభ అధ్యక్షత వహించారు. ఈ రాయల్ క్లబ్ స్థాపించిన డాక్టర్ చినుమిల్లి సత్యనారాయణ రావు కి అందరూ ఘనంగా నివాళులర్పించారు. రాయల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ దివి సత్యన్ మాట్లాడుతూ రాయల్ క్లబ్ పేద కాపు విద్యార్థులకు పేద కాపు విద్యార్థినిలకు స్కాలర్షిప్లు ఇచ్చి ప్రోత్సహించడానికి ఈ రాయల్ క్లబ్ పెట్టడం జరిగిందని అలాగే తల్లి తండ్రి తరువాత చదువు నేర్పే గురువులు తండ్రితో సమానమని వారు విద్యాబుద్ధులు నేర్పి ప్రతి విద్యార్థి విద్యార్థిని ఐఏఎస్ ఐ.పి.ఎస్ డాక్టర్లుగా లాయర్లుగా అనేక ఉద్యోగాల్లో స్థిరపడి ఈ రోజున విద్యార్థులు పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడానికి కారణం గురువులు అటువంటి గురువుల్ని మేము రాయల్ క్లబ్ తరఫున టీచర్స్ అందరికీ సన్మానాలు చేయటం మా అదృష్టంగా భావిస్తున్నామని మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీసీఎం చైర్మన్ చాగంటి మురళి కృష్ణ కి సంఘ సభ్యులు ఘనంగా సన్మానించి మెమొంటోస్ బహుకరించారు. చాగంటి మురళి కృష్ణ మాట్లాడుతూ రాయల్ క్లబ్ కి నా వంతు సహకారం ఎప్పుడు ఇస్తానని పేద విద్యార్థుల్ని ప్రోత్సహించడం అది మన కుల కాపులకు అందించటం ఇది చాలా గొప్ప మహోత్తర కార్యక్రమాన్ని చాగంటి చిన్న వారి తండ్రి ని తలుచుకుంటూ కంటి నుండి బాష్పాలు జారటం అందరూ ఒక్కసారిగా చిన్న దగ్గరికి వెళ్లి ఓదార్చడం జరిగింది. రాయల్ క్లబ్ గౌరవాధ్యక్షుడు జక్కం బాబ్జి.వారి అల్లుడు వంగవీటి రాధాకృష్ణ. వారి సతీమణి పుష్పవల్లి.పేద విద్యార్థిని విద్యార్థులకు పదివేల రూపాయలు సర్టిఫికెట్ మెమొంటో ఇచ్చి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో యర్రం శెట్టి శ్రీహరి. శ్రీధర్. పోలిశెట్టి నలిని. బల్ల వెంకటేశ్వరరావు. కోపల్లి శ్రీనివాస్. పోలిశెట్టి గణేశ్వరరావు.కొండేటి మణికర్ణిక ట్రెజరర్. వినుకొండ నానాజీ. రాయల్ క్లబ్ సభ్యులు మహిళలు టీచర్స్ పలువురు పాల్గొన్నారు.




# స్వర్ణాంధ్ర కళాశాలలో రక్తదాన శిబిరం

నరసాపురం సెప్టెంబర్ 6 ప్రజా వీక్షణం విలేకరి



స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సెప్టెంబర్ 5న రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన విద్యార్థుల స్మృతికి నివాళిగా, వారి జ్ఞాపకార్థం ఈ రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం.విద్యార్థుల స్మృతికి రక్తదానం ఈ సందర్భంగా దుశ్యంత్ సాయి, వికాస్, సాయి వెంకట కిరణ్, సాయి సూర్యల స్మృతిని ఘనంగా స్మరించుకున్నారు. వారి జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా రక్తదానం అనే మహోన్నత సేవకు విద్యార్థులు, సిబ్బంది తమ వంతు సహకారం అందించారు.రక్తదానం ప్రాణదానం" అనే సందేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడగలదనే అవగాహనను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది.యాజమాన్యం అభినందనలు కళాశాల మేనేజ్‌మెంట్ చైర్మన్ కె.వి సత్యనారాయణ , ట్రెజరర్ కె.వి స్వామి డైరెక్టర్ శ్రీహరి తమ ప్రోత్సాహాన్ని అందించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. గోపిచంద్ విభాగాధిపతి స్వామినాథన్ విభాగాధిపతి డా.ప్రసాద్ గారు, విభాగాధిపతి డా సుబ్రహ్మణ్యేశ్వర రావు . విశ్వేశ్వరరావు కార్యక్రమ నిర్వాహకులను, రక్తదాతలను అభినందించారు. చొరవ హెచ్ ఓ డి డా. బి రామకృష్ణ మార్గదర్శకత్వంలో, విభాగ అధ్యాపకులు మరియు విద్యార్థుల సమన్వయంతో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థులలో సామాజిక బాధ్యత, సేవాభావం, మానవతా విలువలను పెంపొందించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ సందర్భంగా విభాగం సిబ్బంది మాట్లాడుతూ, "మరణించిన విద్యార్థుల స్మృతిని చిరస్థాయిగా నిలిపేలా, వారి జ్ఞాపకార్థం రక్తదానం చేయడం ద్వారా మరొకరి జీవితానికి వెలుగునివ్వడం ఎంతో గొప్ప సేవ" అని పేర్కొన్నారు.డా. వైఎస్ఆర్ జక్కంపూడి బ్లడ్ బ్యాంక్కు ప్రత్యేక కృతజ్ఞతలు రక్తదాన శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించిన డా. వైఎస్ఆర్ జక్కంపూడి బ్లడ్ బ్యాంక్కు కళాశాల యాజమాన్యం, ఏఐ & ఎం ఎల్ మరియు ఏఐ & డి ఎస్ విభాగాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సేవే నిజమైన నివాళి ఈ రక్తదాన కార్యక్రమం ద్వారా విద్యార్థుల స్మృతికి ఘనమైన నివాళి అర్పించడమే కాకుండా, రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి" అనే మానవతా సందేశాన్ని సమాజానికి అందించారు.దుశ్యంత్ సాయి వికాస్ సాయి వెంకట కిరణ్ సాయి సూర్య మీ జ్ఞాపకాలు చిరస్మరణీయం... మీ స్ఫూర్తితో సాగుతున్న సేవా కార్యక్రమాలు మరెన్నో ప్రాణాలకు ఆశాకిరణంగా నిలవాలి.

# శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు






నర్సాపురం సెప్టెంబర్ 6 ప్రజా వీక్షణం విలేకరి

నరసాపురం శ్రీ సూర్య జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 5న టీచర్స్ డే ఘనంగా జరిగింది.ముఖ్య అతిథిగా రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ,విశిష్ట అతిథిగా నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరు రామరాజు , ఏఎంసి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ , జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా ద్విశతావధాని బులుసు అపర్ణ పాల్గొన్నారు. తిథుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి ఆ తర్వాత కళాశాల అధ్యాపకులను, గత విద్యా సంవత్సరంలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు సమక్షంలో అభినందన కార్యక్రమాలు జరిగాయి. రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ" విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడినప్పుడే అద్భుత ఫలితాలు సాధించగలరని, ఇప్పటికే సాధించిన విద్యార్థులు, మరింత ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి సూచన చేశారు" శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ"ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు, వారే దేశానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులను తయారు చేయగలరని, శ్రీ సూర్య కళాశాల పూర్వ విద్యార్థులు ఎందరో ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారని తెలియజేశారు." ఈ సందర్భంగా ఆ విద్యార్థులను శ్రీ సూర్య యాజమాన్యాన్ని మెచ్చుకున్నారు.ప్రముఖ ద్విశతావధాని, రచయిత్రి శ్రీమతి బులుసు అపర్ణ మాట్లాడుతూ "యువత చెడు వ్యసనాల బారిన పడకుండా, విద్యా, ఉద్యోగ, ఉపాధి ప్రణాళిక ఏ విధంగా నిర్మించుకోవాలి, తల్లిదండ్రుల పట్ల వృద్ధాప్యంలో ఏ విధంగా నడుచుకోవాలి అనే అంశాల గురించి చక్కని నిజ జీవిత ఉదాహరణల ద్వారా విద్యార్థులకు సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సూర్య విద్యా సంస్థల సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ ఘంటసాల బ్రహ్మా జి,సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఏ ఆర్ ఎస్ కుమార్ , అకడమిక్ అడ్వైజర్ బి.రామచంద్రారెడ్డి, డాక్టర్ ఫాజిల్ , డాక్టర్ కె జానకిరామ్ , డాక్టర్ ఆర్. సతీష్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి పుల్లారావు , డిగ్రీ అకడమిక్ ప్రిన్సిపల్ టి కృష్ణ గుప్తా, ఎస్.వేణుగోపాల్ ,జె. సుబ్బారావు, డి. సురేష్ , కె.రామకృష్ణ ,ఇతర అధ్యాపకులు, ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుత కళాశాల అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఇంట్లో నుంచి అదృశ్యమైన మహిళ

పాతర్లగడ్డలో 30 ఏళ్ల సంధ్య ప్రసన్న కోసం గాలింపు..

శ్రీనివాస్‌పై కుటుంబ సభ్యుల అనుమానం

కరప, సెప్టెంబరు 6:



ఇంట్లో తల్లి ఉన్న సమయంలోనే 30 ఏళ్ల మహిళ అదృశ్యమైన ఘటన కరప మండలం ఓ పాతర్లగడ్డ గ్రామంలో జరిగింది. ఇంటి నుంచి ఎక్కడికి వెళ్లిందనే విషయం తెలియక కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. బంధువులు, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించకపో వడంతో పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు కరప పోలీసులు కేసు నమోదు చేసి మహిళ ఆచూకీ కోసం దర్యాప్తు ముమ్మరం చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. పాతర్లగడ్డకు చెందిన బింగిన దుర్గకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె పెమ్మడ సంధ్య ప్రసన్న (30)కు సుమారు 14 ఏళ్ల క్రితం వీరబాబుతో వివాహమైంది. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సెప్టెంబరు 5న ఉదయం 11 గంటల సమయంలో దుర్గ ఇంటి నుంచి సమీపంలోని దుకాణానికి వెళ్లారు. సుమారు అరగంట తర్వాత 11.30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చేసరికి సంధ్య ప్రసన్న కనిపించలేదు. ఆమె ఎక్కడికి వెళ్లిందో తెలియక ఇంటి పరిసరాల్లో, బంధువుల ఇళ్లలో వెతికారు. అయినప్పటికీ ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంధ్య ప్రసన్న అదృశ్యం వెనుక జగ్గంపేటకు చెందిన శ్రీనివాస్ కారణమై ఉండవచ్చని ఫిర్యాదుదారు అనుమానం వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కోణంలోనూ పోలీసులు వివరాలు సేకరిస్తూ దర్యాప్తు చేస్తున్నారు. మహిళ ఎక్కడికి వెళ్లింది? ఎవరినైనా కలిసేందుకు వెళ్లిందా? అనే అంశాలపై ఆరా తీస్తున్నారు. అదృశ్యమైన సంధ్య ప్రసన్న తెల్లని ఛాయతో, సుమారు 5 అడుగుల 1 అంగుళం ఎత్తు ఉంటారని పోలీసులు తెలిపారు. చివరిసారిగా నీలం రంగు పంజాబీ దుస్తులు ధరించినట్లు వివరించారు. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులతోపాటు పోలీసులు గాలిస్తున్నారు. కరప ఏఎస్ఐ ఎం. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంధ్య ప్రసన్న ఆచూకీ తెలిసిన వారు కరప ఎస్సై తోట సునీత ఫోన్ 94407 96557కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

# సెప్టెంబర్ 7న పీజీఆర్ఎస్ అర్జీల స్వీకరణ!

## అన్ని కేంద్రాల్లో సిటిజన్ ఫీడ్‌బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్‌లు! సేవలపై అభిప్రాయాలను నమోదు చేయాలి: కలెక్టర్ డా. ఆర్. మహేష్‌కుమార్!



అమలాపురం, సెప్టెంబరు 06 ( ప్రజా వీక్షణం విలేకరి):

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్‌కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం (సెప్టెంబరు 7) జిల్లావ్యాప్తంగా పీజీఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల తహసీల్దార్ కార్యాలయాలు, అన్ని మున్సిపల్ కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**ఫీడ్‌బ్యాక్‌పై ప్రత్యేక దృష్టి!**

పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న సేవలపై ప్రజల అభిప్రాయాలను నేరుగా తెలుసుకునేందుకు అన్ని కేంద్రాల్లో PGRS ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అర్జీ పరిష్కారం అనంతరం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సేవలపై తమ అభిప్రాయాలను నమోదు చేయాలని కోరారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో




లోపాలను గుర్తించి, వ్యవస్థను మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో, సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.

**1100కు ఫిర్యాదు చేయొచ్చు!**

పీజీఆర్ఎస్ కేంద్రాలకు రావడంతో పాటు ప్రజలు 1100 టోల్‌ఫ్రీ నంబర్, మీకోసం వెబ్‌సైట్ (meekosam.ap.gov.in) ద్వారా కూడా తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అలాగే 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా 300కు పైగా పౌర సేవలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ప్రజలు అందుబాటులో ఉన్న ఈ సేవలను వినియోగించుకుని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# ఆపదలో అండగా నిలిచిన చింతా అనురాధకు మత్స్యకారుల కృతజ్ఞతలు!

అల్లవరం, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):

అల్లవరం మండలం ఓడలరేవు గ్రామానికి చెందిన మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లి అనూహ్య పరిస్థితుల్లో ఆచూకీ గల్లంతై, ఇటీవల క్షేమంగా తిరిగి వచ్చిన నేపథ్యంలో, ఆ తీవ్ర ఆందోళనకర సమయంలో వారి కుటుంబాలకు మానసికంగా, ఆర్థికంగా కొండంత అండగా నిలిచి భరోసా కల్పించిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధను మత్స్యకారులు మొగల్లమూరులో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సముద్రంలో చిక్కుకున్న తమ ఆచూకీ కోసం అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరపడమే కాకుండా, కటిమీద కునుకు లేకుండా తల్లడిల్లుతున్న బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించి, ధైర్యం కల్పించడంతో పాటు తక్షణ సహాయంగా నిత్యావసర సరుకులను అందించి ఆదుకున్న ఆమె ఉదార హృదయానికి మత్స్యకార ప్రతినిధులు చేతులెత్తి నమస్కరించారు; తమ జీవితాల్లో చీకట్లు ముసిరిన వేళ అపద్భాంధవురాలిగా నిలిచిన మాజీ ఎంపీ సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడగా, ఈ కృతజ్ఞతా కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు కొనుకు గౌతమి, బర్రె సీతారత్నం, మల్లాడి రాధకృష్ణ, కొనుకు బాబూరావు, బొంతు సత్యనారాయణ, కోపనాతి శంకర్, సాపే కృష్ణ తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# పారిశ్రామిక ప్రగతికి కేంద్రంగా ఉత్తరాంధ్ర





## -యువతకు మెండుగా ఉపాధి అవకాశాలు
## -వచ్చే ఎన్నికల వరకు భోగాపురం విలీనం వద్దు
## -ఎమ్మెల్యే లోకం నాగ మాధవి కీలక వాఖ్యలు

**విశాఖ/విశాలాక్షి నగర్/ మధురవాడ ( ప్రజా వీక్షణం ప్రతినిధి) ఆగస్టు 6:**

అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్ర, ముఖ్యంగా నెల్లిమర్ల నియోజకవర్గంలోని భోగాపురం పరిసర ప్రాంతాలు అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతున్నాయని నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగ మాధవి అన్నారు. విమానాశ్రయం అభివృద్ధితో పారిశ్రామిక రంగం విస్తరించడంతో పాటు యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత అందిపుచ్చుకొని సొంతంగా నిలబడేందుకు ప్రయత్నాలు చేయాలన్నారు విశాఖపట్నంలోని విశాలాక్షినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సి ఎన్ ఆర్ వెంచర్స్ -- బెటర్ లివింగ్స్ ప్రధాన కార్యాలయాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో నెల్లిమర్ల నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు కొత్త ఊపు వచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర భవిష్యత్తులో పారిశ్రామిక ప్రగతికి కీలక కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.
అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో నాణ్యమైన లేఅవుట్లను అభివృద్ధి చేస్తున్న సి ఎన్ ఆర్ వెంచర్స్ కృషిని ఆమె అభినందించారు. విశాఖ నగర ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు విశాలాక్షినగర్‌లో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ మరింత అభివృద్ధి చెంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల నాటికి విలీనం భోగాపురం ప్రాంతాన్ని ప్రస్తుత పరిస్థితుల్లోనే మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, వచ్చే ఎన్నికల వరకు భోగాపురం విలీన ప్రక్రియ చేపట్టకుండా చూడాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజల ప్రయోజనాలు, భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు.కార్యక్రమంలో నెల్లిమర్ల జనసేన ఇన్‌చార్జ్ లోకం ప్రసాద్, పూసపాటిరేగ మాజీ సర్పంచ్ కోట్ల రఘు, టీడీపీ నాయకుడు ఆనంద్ జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఎన్ఏజే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు. వీరంతా సి ఎన్ ఆర్ వెంచర్స్ అధినేత చెల్లుబోయిన నర్సింగరావును అభినందించారు.సి ఎన్ ఆర్ వెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ చెల్లుబోయిన నర్సింగరావు మాట్లాడుతూ తన తండ్రి ప్రోత్సాహంతో భోగాపురం పరిసర ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వెంచర్లను అందించాలనే లక్ష్యంతో సంస్థను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలు, భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వెంచర్లను రూపొందిస్తున్నామని చెప్పారు.సంస్థ అభివృద్ధిలో మేనేజింగ్ పార్ట్‌నర్స్ చెల్లుబోయిన రాము, చెల్లుబోయిన చంటి కీలకంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. భోగాపురం ప్రాంతంలో రాబోయే అభివృద్ధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన ప్రాజెక్టులను అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజముద్రతో నూతన పాసుపుస్తకాల పంపిణీ!

**ముమ్మిడివరం, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

ముమ్మిడివరం మండలం సిహెచ్. గున్నేపల్లిలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముమ్మిడివరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు రైతులకు రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ముమ్మిడివరం మండలానికి చెందిన సిహెచ్. గున్నేపల్లి, అనాతవరం, అలాగే కాట్రేనికోన మండలానికి చెందిన లక్ష్మీవాడ గ్రామ రైతులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ పారదర్శకత, భద్రత కోసం అత్యాధునిక క్యూఆర్ కోడ్ సాంకేతికతతో కూడిన అధికారిక రాజముద్ర పాసుపుస్తకాలను అందిస్తున్నట్లు వివరించారు; గత ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ వల్ల ప్రజల్లో నెలకొన్న అభద్రతను తొలగించేందుకే ఆ చట్టాన్ని రద్దు చేసి రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించామని స్పష్టం చేశారు. అలాగే, రెవెన్యూ విభాగంలో రాజకీయ జోక్యం లేకుండా, దళారీల వ్యవస్థకు తావులేకుండా ఆన్‌లైన్ రికార్డులను పటిష్టం చేస్తున్నామని, భూ వివాదాలన్నింటినీ ఒకేసారి పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి నేతృత్వంలో జిల్లా కలెక్టర్లకు నిర్దిష్ట కాలపరిమితితో కూడిన ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. రైతుల జీవనాధారమైన భూమికి సంబంధించిన ఎలాంటి రెవెన్యూ సమస్యలైనా అధికారులు త్వరితగతిన, పారదర్శకంగా పరిష్కరించి క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి భరోసా కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.




# సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై ఎంపీ హరీష్ సమీక్ష!

**అమలాపురం, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

ఈనెల 9వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో పర్యటించనున్న నేపథ్యంలో, స్థానిక నాయకులతో కలిసి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి ఏర్పాట్లను ముమ్మరం చేశారు. అంబాజీపేటలో నిర్వహించిన ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, ఎమ్మెల్యేలు గిడ్డి సత్యనారాయణ, అయితబత్తుల ఆనందరావు, మరియు ప్రముఖ నాయకులు గంధం పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ బాలయోగి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కల్పించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా భారీ కేటాయింపులతో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని అధికారులను, పార్టీ శ్రేణులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భద్రతా పరంగా, సాంకేతికంగా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ పర్యటన ద్వారా కోనసీమ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రకటనలు వచ్చే అవకాశం ఉందని నేతలు ఈ సమావేశంలో ఆశాభావం వ్యక్తం చేశారు.



# కాళీపట్నం భూములు 2 నెలలలో విముక్తి ఇంచార్జ్ పోత్తూరి రామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్

**నర్సాపురం సెప్టెంబర్6 ప్రజా వీక్షణం విలేకరి**

నరసాపురం కాళీపట్నం భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొగల్తూరు మీటింగ్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాళీపట్నం భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సానుకూలంగా స్పందించిన విషయం తెలిసినదే. ఇంచార్జ్ రామరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయన అన్న మాట ప్రకారం చంద్రబాబు ఆదేశాలతో రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ రెండు నెలలలో కాళీపట్నం భూములు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపినట్లు ఇంచార్జ్ రామరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ మాట్లాడుతూ కార్యదీక్షపరుడు. పేదల పాలిట పెన్నిధి. ప్రజల కోసం పాటుపడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రామరాజు భూపతి నరేష్ అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న కాళీపట్నం భూములు రిజిస్ట్రేషన్ లేక పలు కుటుంబాలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చరవతో విముక్తి కలిగిందని రామరాజు. భూపతి నరేష్ అన్నారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి నిడదవోలు అబ్జర్వర్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్. మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ. మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వరరావు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గొర్రిపూడిలో అంగరంగ వైభవంగా ‘ఇంటింటికీ తెలుగుదేశం’





## 50 ట్రాక్టర్లతో భారీ ఊరేగింపు.. తీన్మార్ మేళాలు, బాణసంచాతో సందడి
## ఇంటింటికీ వెళ్లి కూటమి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం
## పూలవాన, శాలువాలు, హారతులతో పిల్లి అనంతలక్ష్మి--సత్తిబాబు దంపతులకు ఘన స్వాగతం

**కరప, సెప్టెంబరు 6 ( ప్రజా వీక్షణం విలేఖరి):**

కాకినాడ జిల్లా కరప మండలం గొర్రిపూడి గ్రామం ఆదివారం పసుపు జెండాలతో కళకళలాడింది. తెలుగుదేశం పార్టీ చేపట్టిన ‘ఇంటింటికీ తెలుగుదేశం’ కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణంలో సాగింది. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సీనియర్ నాయకుడు పిల్లి సత్తిబాబు దంపతుల నాయకత్వంలో, టీడీపీ సీనియర్ నాయకుడు గండి వెంకటేశ్వర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నేతలు గ్రామంలోకి ప్రవేశించగానే తీన్మార్ డప్పులు, భజనలు, బాణసంచా కాల్పులతో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఏకంగా 50 ట్రాక్టర్లతో చేపట్టిన భారీ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పసుపు జెండాలు చేతబూనిన కార్యకర్తల నినాదాలతో గ్రామ వీధులు మారుమోగాయి. ఊరేగింపు మార్గంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా.. అభిమానులు పూలవాన కురిపించి, శాలువాలు కప్పి, పూలదండలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం పిల్లి అనంతలక్ష్మి, సత్తిబాబు దంపతులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని వారు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్‌బాబా, మాజీ జడ్పీటీసీలు నులుకుర్తి వెంకటేశ్వరరావు, బుంగా సింహాద్రి, క్లస్టర్ ఇన్‌చార్జి మద్దూరి స్వామి, ఐటీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి గుబ్బల ప్రసాదరావు, కూటమి నాయకులు చప్పిడి రాము, కానూరి సురేష్, యనమదల వెంకటలక్ష్మి దొరబాబు, గండి శ్రీను, ఓలేటి సూర్యనారాయణ, జల్దాని నూకరాజు, అనుకుల రాంబాబు, జోకా అప్పలరాజు (తాతాజీ), పుణ్యమంతుల అన్నవరం, గండి బుజ్జి, నల్లే ప్రసన్నకుమార్, రెడ్డి వీరవెంకట సత్యనారాయణ, పంపన కన్నారావు, పులపకూర శుభమహేష్, చాట్ర ఇమ్మానియేల్, గంజా రాంబాబు, గంటా వీరన్నచౌదరి, వాసంశెట్టి సురేష్, చీపురుపల్లి జయేంద్రబాబు, వనుం నారాయణరావు, పేపకాయల సత్తిబాబు, ఆట్ల గోవిందు, కొమిరిశెట్టి నర్సింగరావుతో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు కోనసీమ పర్యటనను విజయవంతం చేద్దాం!

## ఏర్పాట్లను పరిశీలించి,పార్టీ క్యాడర్ తో సమావేశమైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్!

**అంబాజీపేట, సెప్టెంబర్ 06 ( ప్రజా వీక్షణం విలేకరి):**

ఈ నెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం పరిశీలించారు. అమలాపురం పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్, గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి సీఎం పర్యటించే ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంతో పాటు పార్టీ కేడర్ సమావేశంలో పాల్గొననున్న నేపథ్యంలో సభా ప్రాంగణం, హెలీప్యాడ్, భద్రతా ఏర్పాట్లు, రాకపోకల మార్గాలను మంత్రి పరిశీలించారు. అనంతరం పి.గన్నవరం నియోజకవర్గంలోని అంబాజీపేటలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో సమావేశమై పర్యటన విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com